www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శనివారం
04-01-2025
సంపుటి : 01 | సంచిక : 243 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్లు కల్పించాల్సిందే

- కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ వ్యతిరేక కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలి
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సవాలును స్వీకరిస్తున్నాను
- బీసీలకు బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం
- చర్చకు ఏ సెంటర్ కైనా, ఏ గల్లీకైనా వస్తా..
- కామారెడ్డి డిక్లరేషన్‌ను యధాతథంగా అమలు చేయాలి
- జనగణనలో కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాలి
- బీసీ మహాసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



10

## మెడికల్ సీట్లు ఖాళీగా ఉంచొద్దు
చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలి
ఓ కచ్చితమైన ప్రతిపాదనతో రావాలి
కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు



2

దశాబ్దాల సమస్యకు త్వరలో
## శాశ్వత పరిష్కారం
- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- మంత్రి పొంగులేటి



2

## అల్లు అర్జున్‌కు భారీ ఊరట..
రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు

2





## ఆర్ఆర్ఆర్‌కు భూ సేకరణ
# త్వరగా పూర్తి చేయాలి

- రైతులకు మెరుగైన పరిహారం అందేలా చూడాలి...
- పంట పొలాలకు సులువుగా చేరేలా ఎన్‌హెచ్‌ల్లో అండర్‌పాస్‌లు నిర్మించాలి
- ఆర్ అండ్ బీ, అటవీ శాఖ సమన్వయంతో ముందుకు సాగాలి..
- భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- మూడేళ్లలో హ్యామ్‌లో రహదారుల నిర్మాణం పూర్తి...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2




రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో ఆర్ఆర్ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అటవీ, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు.రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు.

## నాకు అద్దాల మేడ లేదు..
- మోడీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసు
- పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించాం
- ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఆప్ ప్రభుత్వం విఫలం
- ఆప్ నేతలు లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కామ్‌లకు పాల్పడ్డారు
- గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టు ముట్టింది
- ప్రజలు దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారు
- ప్రధాని నరేంద్ర మోడీ

2



## ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే
- భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారే
- విజన్ 2047తో ముందుకెళ్తున్నాం
- మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం
- ఏఐ, డీప్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి
- ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్
- టెక్నాలజీనితో ప్రపంచాన్ని జయించవచ్చు : ఏపీ సీఎం
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను ప్రారంభించిన చంద్రబాబు



2

మరిన్ని తాజా వార్తల కోసం
**స్కాన్** చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
| --- | --- |
| ₹ 101 | ₹ 123 |
| **స్కిన్‌తో** | **స్కిన్‌లెస్** |
| ₹ 178 | ₹203 |

ఈనెల 6న విచారణకు
## హాజరు కావాలి
- మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు
- ఫార్ములా-ఈ రేస్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన అవినీతి నిరోధక శాఖ

2



## నాంపల్లిలో మొదలైన ‘నుమాయిష్’ సందడి
ప్రారంభించిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్
సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు

2



## ఐఐటీలు దేశ నిర్మాణానికి కీలక వేదికలు
ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదు.. ఆవిష్కరణలకు కేంద్రబిందువు
ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు వచ్చాయి
గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన భట్టి




2

# నాకు అద్దాల మేడ లేదు..

**- ప్రధాని నరేంద్ర మోడీ**



**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. దిల్లీ డెవలప్‌మెంట్ అథారటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ప్రారంభించిన ఆయన.. ఇటీవల చోటుచేసుకున్న సీఎం అధికారిక నివాసం పునరుద్ధరణ వివాదాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీని విపత్తుగా పేర్కొన్న మోదీ.. ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ''మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసు. అయినప్పటికీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లను నిర్మించి వారి కలలను సాకారం చేశాం'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆప్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మోడీ.. లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కామ్‌లకు పాల్పడ్డారని ఆరోపించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టు ముట్టిందని.. ప్రజలు దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

# ఈనెల 6న విచారణకు హాజరు కావాలి

**విశ్వంభర, హైదరాబాద్:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు తెలంగాణ ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో ఈనెల 6న ఉదయం 10గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

ఫార్ములా ఈ రేస్ కేసులో దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ముమ్మరం చేసింది. తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో)ల మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటుచేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు ఎంఏయూడీ (పురపాలక శాఖ) ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది. ఏసీబీ.. ఇటీవల దానకిశోర్ నుంచి సుమారు ఏడు గంటలపాటు వివరాలను తీసుకుంది. వాటి ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

**ప్రాథమిక దర్యాప్తులోనే ముందడుగు!**

ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా... ఒప్పందంలో చోటుచేసుకున్న పలు కీలక ఉల్లంఘనలను ఏసీబీ ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. వీటి కేంద్రంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం అవి ఇలా ఉన్నాయి...


హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్‌ను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వానికి, లండన్ ఎఫ్ఈవోల మధ్య 2022 జనవరిలోనే ఒప్పందం కుదిరిందని, సంబంధిత దస్త్రం ఎంఏయూడీలో ఇప్పుడు అందుబాటులో లేదని గుర్తించినట్లు సమాచారం. అదే ఏడాది జులై 11న జారీ చేసిన జీవోలో మాత్రం లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించిన ప్రస్తావన ఉన్నట్లు వెల్లడైంది. రేసు నిర్వహణకు సంబంధించిన అధికారిక ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే... ఆ జీవో ఆధారంగా మున్సిపల్ శాఖ అప్పటి మంత్రి కేటీఆర్ అధ్యక్షతన నాటి ప్రభుత్వం మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తేలింది.

2022 అక్టోబరు 25న హైదరాబాద్‌లో 9, 10, 11, 12 సీజన్‌లలో ఫార్ములా ఈ రేస్‌లను నిర్వహించేందుకు ఎంఏయూడీ, ఎఫ్ఈవో, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య త్రైపాక్షిక (మొదటి) ఒప్పందం కుదిరింది. దీన్ని కుదుర్చుకునేటప్పుడు, సీజన్ 9 కోసం నిధులను ఖర్చు చేయడానికి అర్వింద్‌కుమార్... ప్రభుత్వంలోని కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం తీసుకోలేదని, ప్రభుత్వమూ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని గుర్తించినట్లు సమాచారం.

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉంచొద్దు

**ఢిల్లీ:** మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను శుక్రవారం విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

# అల్లు అర్జున్‌కు భారీ ఊరట..



**విశ్వంభర, హైదరాబాద్:** సంధ్య థియేటర్ ఘటనలో అగ్ర నటుడు అల్లు అర్జున్‌కి భారీ ఊరట లభించింది. అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది. పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆయనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో ఆయనను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే హైకోర్టు మధ్యంతర బెయిల్‌తో ఆయన విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ కేసుపై నేడు విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది.

# ఆర్ఆర్ఆర్‌కు భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న జిల్లా కలెక్టర్లు వీలైనంత ఎక్కువ మొత్తంలో రైతులకు పరిహారం అందేలా చూడాలన్నారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారుల భూ సేకరణ, పరిహారం, హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటి మోడల్) విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణ సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోనూ చర్చించాలని, తరచూ రైతులతో సమావేశమై.. ఆయా రహదారుల నిర్మాణాలతో కలిగే ప్రయోజనాలను వివరించడం ద్వారా భూ సేకరణను వేగవంతం చేయొచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణ)కు ఎన్‌హెచ్ఏఐ సూత్రప్రాయ ఆమోదం తెలిపినందున... హెచ్ఎండీఏతో అలైన్‌మెంట్ చేయించాలని సూచించారు. హైదరాబాద్‌ను కలిపే 11 రహదారులకు ఆటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం అన్నారు. రేడియల్ రోడ్లకు సంబంధించి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండడం, పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉండడంతో పాటు అవుటర్ రింగు రోడ్డు, ఆర్ఆర్ఆర్ అనుసంధానంలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు.

రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా సాగే నాగ్‌పూర్‌విజయవాడ (ఎన్‌హెచ్ 163జీ) రహదారి, ఆర్మూర్‌జగిత్యాలమంచిర్యాల రహదారి (ఎన్‌హెచ్63), జగిత్యాలకరీంనగర్ (ఎన్‌హెచ్ 563) రహదారుల నిర్మాణంతో పాటు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల (ఎల్‌డబ్ల్యూఎఫ్) రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, అటవీ అనుమతుల్లో అడ్డంకుల తొలగింపునకు సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రహదారుల నిర్మాణంలో అటవీ శాఖ ఎందుకు కొర్రీలు పెడుతోందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) డోబ్రియల్‌ను సీఎం ప్రశ్నించారు. గతంలో కొన్ని నిబంధనలు పాటించకపోవడంతో సమస్యలు ఉన్నాయని పీసీసీఎఫ్ బదులిచ్చారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వెంటనే నివేదిక రూపంలో సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా ఈ సమస్యల పరిష్కారానికి కేటాయించాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారితో పది రోజులకోసారి సమీక్షించి త్వరగా క్లియరెన్స్ వచ్చేలా చూడాలని, ఇక్కడ కాకపోతే ఆర్ అండ్ బీ, అటవీ శాఖ మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి, అధికారులతో సమావేశమై అనుమతులు సాధించాలని సీఎం సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అండర్ పాస్‌ల నిర్మాణాన్ని విస్మరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ సమస్య ఎదురుకాకుండా నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రైతులు కిలోమీటర్ల కొద్ది దూరం వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని సీఎం సూచించారు.

*** హ్యామ్ విధానంలో...**

రాష్ట్రంలో హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్లు రహదారులు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి సంబంధించి పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అనే తేడా లేకుండా ఒకే రకమైన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందుకు సంబంధించి కన్సల్టెన్సీల నియామకం, డీపీఆర్ ల తయారీ... రహదారుల నిర్మాణం విషయంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. మూడేళ్లలో ఈ రహదారుల నిర్మాణం పూర్తికావాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టాలని, కూలిన వంతెలను వెంటనే నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు వెంటనే విడుదల చేసి, కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను పొందాలని ఆర్థిక శాఖ అధికారులకు సీఎం సూచించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు షానవాజ్ ఖాసీం, మాణిక్ రాజ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐఐటీలు దేశ నిర్మాణానికి కీలక వేదికలు

**విశ్వంభర, సంగారెడ్డి:** ఐఐటీ హైదరాబాద్ ఒక విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్రబిందువు అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసల జల్లు కురిపించారు. ఐఐటీ కందిలో నిర్వహించిన హైదరాబాద్‌ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. ఇక్కడ ఆవిష్కరణలు, అద్భుతమైన పనితీరుకు ఐఐటీ హైదరాబాద్ చిరునామాగా మారిందని, ఈ సంస్థ కలల కర్మాగారమని పేర్కొన్నారు.. ఐఐటీ హైదరాబాద్‌లో ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు, స్టార్టప్‌ల ద్వారా ఏకంగా రూ.1,500 కోట్ల ఆదాయం పొందిందని, ఇది చాలా అభినందనీయమైన మార్పు అని ఆయన వ్యాఖ్యానించారు. ఐఐటీలు కేవలం విద్యా సంస్థలుగా మాత్రమే కాకుండా, దేశ నిర్మాణానికి కీలక వేదికలుగా కూడా పనిచేస్తున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

**గ్రీన్ ఎనర్జీ పాలసీ రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకారం అనివార్యం..**

ఈ ఆస్ట్రేలియాఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్, మోనాష్ యూనివర్సిటీ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు, తెలంగాణ, భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికి కూడా కీలకమైనవి అని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకారం అనివార్యంగా అవసరమవుతుందని చెప్పారు. పండిట్ నెహ్రూ ఐఐటీలను ఆధునిక భారతదేశ దేవాలయాలుగా అభివర్ణించారని, సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా పేదరికం, అసమానతలపై పోరాటం చేయడానికి వీటి అవసరాన్ని గుర్తించారని వివరించారు.

**ఐఐటీ హైదరాబాదు అభివృద్ధికి వైయస్ రాజశేఖర్ రెడ్డి పునాది..**

ఐఐటీ హైదరాబాదు అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషించిన ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఈ సంస్థ పునాది వేసినట్లు చెప్పారు. ఆయన నేతృత్వంలో ఐఐటీ హైదరాబాదు మొదలుపెట్టడం, తెలంగాణలో ఖనిజాల అన్వేషణ, మైనింగ్ పద్ధతుల పునర్నిర్మాణం కోసం ప్రభుత్వానికి ముందడుగు వేయించడం అవసరం అని తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీకి సంబంధించి ప్రభుత్వానికి పరిశోధనతో కూడిన చర్యలు ప్రాధాన్యం ఇవ్వడం, ఈ ఖనిజాలు హరిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు వంటి వాటి నిర్మాణానికి ఈ ఖనిజాలు అవసరమవుతాయన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ..**

తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చి దిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. 2030 నాటికి 2 వేల మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుబడులు పెడతామని ఆయన చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్‌పై కూడా ఇన్వెస్ట్‌మెంట్లు పెడతామని ఆయన వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ భవిష్యత్తులో ఇంధనంగా భావిస్తున్నామని, ఆవిష్కరణల ప్రోత్సాహానికి, సుస్థిరతకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఈ ఆలోచనలు పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలను పునర్నిర్మించడంలో కీలకంగా నిలుస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**విశ్వంభర, ఖమ్మం :** దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూ సేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.

రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు.

భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

# ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే..

## ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను ప్రారంభించిన చంద్రబాబు

**విశ్వంభర, హైదరాబాద్:** నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభల ను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు.

''అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారే''

**తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి..**

''ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు టీడీపీ ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయి''

ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి

''దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కోవర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్ 10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు'' అని చంద్రబాబు అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి... తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు అవుతారని సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తెలిపారు.

**దాదాపు 30 ఏళ్లకు మళ్లీ హైదరాబాద్‌లో..**

ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, దిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి.

# నాంపల్లిలో మొదలైన 'నుమాయిష్' సందడి

**విశ్వంభర, హైదరాబాద్:** నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాల (నుమాయిష్)ను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు.

1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# మణిపూర్‌లో మళ్లీ హింస.. ఎస్పీ కార్యాలయంపై దాడి

**కాంగ్‌పోక్‌పి:** మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. కుకీల ప్రాబల్యమున్న కాంగ్‌పోక్‌పిలో ఎస్పీ కార్యాలయంపై ఆందోళనకారులు దాడి చేశారు. ఈ ఘటనలో ఎస్పీ సహా పలువురు పోలీసు సిబ్బందికి గాయాలైనట్లు సమాచారం. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



# మంచి మనసుతో ఇచ్చే పురస్కారాలకే విలువ

- కోటి రూపాయలైనా కాలిగోటితో సమానం
- చేతిలో బతుకమ్మ లేని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆమోదించలేకే పురస్కార తిరస్కరణ
- ప్రముఖ కవి నందిని సిధారెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్ :** చేతిలో బతుకమ్మ లేని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆమోదించలేక ...కోటి రూపాయలైనా కాలి గోటితో సమానమని భావించి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాన్ని తిరస్కరించినట్లు ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ నందిని సిధారెడ్డి తెలిపారు. మంచి మనసుతో ఇచ్చే పురస్కారాలకే విలువ ఉంటుందన్నారు. 'కరీంనగర్ సమైక్య సాహితి' ఆధ్వర్యంలో హైదరాబాద్ త్యాగరాయ గానసభలో శుక్రవారం జరిగిన సుదర్శనం హనుమాండ్లు సాహితీ పురస్కార ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సాహితీ వేత్తలకు ప్రతిభతో పాటు మంచి వ్యక్తిత్వం అవసరమన్నారు. ప్రతిభ కన్నా నిస్వార్థ వ్యక్తిత్వమే ముఖ్యమన్నారు. తండ్రి పేరుతో పదేళ్లుగా పురస్కారాలు ఇస్తున్న సుదర్శనం వేణుశ్రీని ఆయన అభినందించారు. తల్లిదండ్రులకన్నా ఆస్తులను మాత్రమే ప్రేమించే తనయులు ఉన్న రోజుల్లో, ఈగోలు అడ్డుగోడలుగా మారుతున్న తరుణంలో తండ్రి పేరు నిలబెట్టేలా పురస్కారాలు ఇవ్వడం ప్రశంసనీయన్నారు.

పురస్కారాలు పొందిన తంగిరాల చక్రవర్తి, దశరథ రామయ్య, రఘువీర్ ప్రతాప్ లను ఆయన అభినందించారు. మహాత్మ జ్యోతీబా ఫులే గురుకుల పాఠశాలల జాయింట్ సెక్రెటరీ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ..కుటుంబ వ్యవస్థ బలంగా ఉండటమే మన దేశ విశిష్టత అన్నారు. ఈ బంధాలు బలహీన పడుతున్న తరుణంలో తండ్రి పేరుతో పురస్కారాలు ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు బంధాలను, విలువలను బలోపేతం చేస్తాయన్నారు. వ్యక్తిత్వాన్ని ఫణంగా పెట్టకుండా కోటి రూపాయల పురస్కారాన్ని తిరస్కరించడం ద్వారా నందిని సిధారెడ్డి గౌరవం మరింత పెరిగిందని అన్నారు. అమ్మంగి వేణుగోపాల్, నాళేశ్వరం శంకరం , కందుకూరి శ్రీరాములు తదితర కవులు ప్రసంగించారు. ప్రముఖ వ్యాఖ్యాతల మాడిశెట్టి గోపాల్ అధ్యక్షత వహించగా కే ఎస్ అనంతాచార్య పురస్కార పరిచయం చేశారు.

# జర్నలిస్టులకు అండగా డబ్ల్యూజేఐ

* మేడిపల్లి మండలంలో సన్నాహక సమావేశం



**విశ్వంభర, మేడిపల్లి (మేడ్చల్ ) :** క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా( డబ్ల్యూ జే ఐ ) అండగా నిలుస్తుందని.. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలంలో యూనియన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిద్దరూ యూనియన్ ఆవిర్భవించిన తీరును, ఆవశ్యకతను వివరించారు. దేశవ్యాప్తంగా సేవలందిస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థగా ఆవిర్భవించిన డబ్ల్యూజేఐ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండలంలో యూనియన్ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు బాధ్యతలను అప్పగించారు. త్వరలోనే మేడిపల్లి మండల కమిటీతో పాటు మేడిపల్లి మల్కాజిగిరి జిల్లా కమిటీని సైతం ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. మేడిపల్లి నిర్మాణ కమిటీ బాధ్యులుగా ఉపేందర్, చంద్రశేఖర్, వెంకన్న, నరేందర్ లను నియమించారు. డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో నిర్వహించే జర్నలిస్టుల పురస్కార కార్యక్రమ బ్రోచర్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ సమావేశంలో సురేష్ చౌదరి, శ్యాంసన్ జార్జ్, నందీష్, పిఎన్ శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండ జిల్లాలో...

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో పనిచేస్తున్న పలువురు విలేకరులు శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరాలని నిర్ణయించారు. కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో సమావేశమైన వీరు తమ సమస్యలను పరిష్కరించడంలో ఇప్పటివరకు తమ పని చేసిన సంఘం వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆ సంఘంలో తమకు గుర్తింపు,గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మూకుమ్మడిగా డబ్ల్యూజేఐలో చేరాలనే నిర్ణయం తీసుకున్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో పోటీకి బీజేపీ అధ్యక్షుడు దూరం..!



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. దిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీలో ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మరోవైపు బీజేపీ ఇప్పటి వరకు ఒక్క జాబితాను కూడా విడుదల చేయలేదు. ఈ క్రమంలో సచ్‌దేవ పోటీ అంశంపై చర్చ జరుగుతుండగా.. ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై స్పష్టత లేదు.మరోవైపు ఎన్నికలు సమీపిస్తుండగా.. పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఢిల్లీలో ఓటర్లకు బీజేపీనగదు పంపిణీ చేస్తోందని ఆప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు ఇటీవల లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున తీర్మానించుకోవాలని కేజ్రీవాల్‌కు సచ్‌దేవ మరో లేఖ రాశారు.

# మన్మోహన్ పేరు పెట్టండి.. కుదరదు సావర్కర్ పేరే!

## బీజేపీ, కాంగ్రెస్‌నేతల మధ్య మాటల యుద్ధం

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఢిల్లీలో హౌసింగ్, విద్యా రంగాలతో సహా పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. కాగా ఈ కార్యక్రమంలో నజాఫ్‌గఢ్‌లో రూ.140 కోట్లతో నిర్మించనున్న వీర్‌సావర్కర్ కళాశాలకు ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్‌నేతల మధ్య మాటల యుద్ధం మొదలైంది. సావర్కర్ అప్పట్లో బ్రిటీష్ వారికి క్షమాపణ చెప్పి వారి నుంచి పింఛను పొందారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. అలాంటి వ్యక్తి పేరు కళాశాలకు పెట్టొద్దని కాంగ్రెస్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నేతలు డిమాండ్ చేశారు.

ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను స్థాపించి.. విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు ఆ కళాశాలకు పెట్టాలని ఎన్ఎస్‌యూఐ నేతలు ప్రధాని మోదీకి లేఖ రాశారు. మన్మోహన్ కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్టాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. 1991లో ఆయన తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలకు గుర్తుగా మన్మోహన్ పేరుపై కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బ్రిటీష్ వారికి క్షమాభిక్ష పత్రాలు రాసి వారి నుంచి పింఛన్లు తీసుకున్న వారికి చట్టబద్ధత కల్పిస్తున్న భాజపా.. స్వాతంత్ర్య సమర యోధుల సేవలను మాత్రం విస్మరిస్తోందని రాజ్యసభ ఎంపీ హుస్సేన్ ఆరోపించారు.

కాంగ్రెస్ చేసిన ఆరోపణలను బీజేపీ తిప్పికొట్టింది. ఈవిషయంలో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేయాలని చూస్తోందని దిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించలేదని దుయ్యబట్టారు. అందువల్లే ఓ స్వాతంత్ర్య సమరయోధుడి పేరును దిల్లీ యూనివర్సిటీలోని ఓ కళాశాలకు పెడుతుంటే దానిని వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. యూనివర్సిటీ వీర్ సావర్కర్ గౌరవార్థం తమ కళాశాలకు ఆయన పేరు పెట్టడాన్ని తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

దేశ రాజధానిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రధాని మాట్లాడుతూ దిల్లీ అభివృద్ధికి ఇది ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. విద్యా రంగంలో ప్రారంభిస్తున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు ప్రపంచస్థాయి అభ్యాస వాతావరణాన్ని అందించే అవకాశం ఉందని అన్నారు. దీనిద్వారా విద్యార్థులకు విజ్ఞానం, ఆవిష్కరణలు, అవకాశాలు అందుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్నత విద్యకు దిల్లీ పేరు గాంచిందని.. త్వరలో దేశ రాజధాని ఎడ్యుకేషనల్ హబ్‌గా గుర్తింపు పొందనుందని అన్నారు.

# డబ్ల్యూజేఐ గ్రేటర్ వరంగల్ కన్వీనర్‌గా పులి శరత్ కుమార్




**విశ్వంభర, వరంగల్ :** భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (తెలంగాణ) గ్రేటర్ వరంగల్ కన్వీనర్ గా దక్కన్ క్రానికల్ స్టాఫ్ రిపోర్టర్ డాక్టర్ పులి శరత్ కుమార్ నియమితులయ్యారు.

శరత్ కుమార్ కన్వీనర్ గా, సీనియర్ పాత్రికేయులు నారా సుబ్రహ్మణ్యేశ్వర రావు ( ది పయనీర్ ), డాక్టర్ సిరికొండ భాస్కర్ రావు (కీ న్యూస్ ), యాంసాని శ్రీనివాస్ (ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు), వంగ రమేష్, సదానందం (ఏకశిల ) గ్రేటర్ వరంగల్ పరిధిలో యూనియన్ సంస్థ గత వ్యవహారాలను పర్యవేక్షిస్తారని డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాణా ప్రతాప్, రావి కంటి శ్రీనివాస్ ప్రకటించారు.గ్రేటర్ వరంగల్ తో పాటు ములుగు, భూపాలపల్లి, జనగాం జిల్లా కేంద్రాలలో యూనియన్ బలోపేతం, సభ్యత్వ నమోదు,నూతన కమిటీల ఎంపిక బాధ్యతను వీరిపై ఉంచినట్టు చెప్పారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని సీనియర్ పాత్రికేయులు మార్పు కోసం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరడాన్ని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ స్వాగతించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన జర్నలిస్టు మిత్రులకు అభినందనలు తెలిపారు.

# మహా కుంభమేళా.. ప్రత్యేక వెబ్‌పేజీ రూపొందించిన వాతావరణ శాఖ



**ప్రయాగ్‌రాజ్:** మహా కుంభమేళా కు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈనేపథ్యంలో అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కాగా ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయి మంచు దట్టంగా కురుస్తోంది. కుంభమేళా నిర్వహించనున్న ఉత్తరప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో అధికారులు భక్తుల కోసం మరిన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈనేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తులు అక్కడి వాతావరణం గురించి తెలుసుకునేందుకు వాతావరణ శాఖ వెబ్‌సైట్‌లో ప్రత్యేక పేజీని పొందుపర్చామని ఐఎండీ డైరెక్టర్ మనీశ్ రణాల్కర్ తెలిపారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రతీ 15 నిమిషాలకు ఒకసారి వాతావరణంలో వచ్చే మార్పులను తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా రోజుకు రెండుసార్లు వాతావరణ సూచనలను అందులో జారీ చేస్తామని వెల్లడించారు. దీని కోసం కుంభమేళా నిర్వహించే ప్రాంతాన్ని తాత్కాలిక జిల్లాగా ప్రకటించామన్నారు.

కుంభమేళాకు హాజరయ్యే భక్తుల అవసరాలు, భద్రత కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో పాల్గొనేవారి సంఖ్యను ఎప్పటికప్పుడు లెక్కించడంతోపాటు వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటుచేయడం కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని అధికారులు పేర్కొన్నారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, 1.5 లక్షల మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. భద్రత కోసం పారామిలటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది ఆ ప్రాంతంలో మోహరించారని తెలిపారు.

# చైనాలో కొత్త వైరస్‌తో ఆందోళన అవసరం లేదు: డీజీహెచ్ఎస్ అధికారి

**ఢిల్లీ:** చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న కథనాలు ప్రపంచాన్ని మరోసారి ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత హెల్త్ ఏజెన్సీ డీజీహెచ్ఎస్ స్పందించింది. హ్యూమన్ మెటానిమోవైరస్ వ్యాప్తి పట్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్ విజ్ఞప్తి చేశారు. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకొనేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పుడున్న పరిస్థితుల గురించి మాత్రం భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

''చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ విజృంభిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వైరస్ సాధారణ జలుబుకు కారణమయ్యే ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుంది. వృద్ధులు, పిల్లల్లో ఇది ఫ్లూ వంటి లక్షణాలను చూపిస్తుంది. మన దేశంలో శ్వాసకోశ సంబంధిత వైరస్‌ల వ్యాప్తికి సంబంధించిన డేటాను విశ్లేషించాం. డిసెంబర్ వరకు ఉన్న డేటాలో గణనీయమైన మార్పులేమీ లేవు. మా సంస్థల నుంచి కూడా పెద్ద సంఖ్యలో నమోదైన కేసులేవీ రాలేదు.శీతాకాలంలో శ్వాసకోశ వైరస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. ఇందుకోసం సాధారణంగా ఆస్పత్రులు ఇతర సామగ్రి, పడకలను సిద్ధంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా ప్రజలకు చెప్పేదేంటంటే.. అన్ని శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఎవరికైనా దగ్గు, జలుబు ఉంటే అలాంటి వ్యక్తులు ఎక్కువ మందితో కలవడం మంచిది కాదు. తద్వారా ఇన్ఫెక్షన్ వ్యాప్తికి అవకాశం ఉండదు. మామూలుగా దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు రుమాలు లేదా టవల్‌ను అడ్డుగా పెట్టుకోండి. జలుబు, జ్వరం ఉంటే అవసరమైన మందులు తీసుకోండి. ఇప్పుడున్న పరిస్థితి గురించి మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు'' అని ఆయన అన్నారు.

# పట్టాలపై కూర్చొని పబ్జీ.. బిహార్‌లో ముగ్గురు యువకుల దుర్మరణం



**పాట్నా:** రైలు పట్టాలపై కూర్చొని పబ్జీ ఆడుతుండగా రైలు ఢీకొనడంతో ముగ్గురు యువకులు మృతిచెందిన ఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. పట్నాలోని పశ్చిమ చంపారన్ జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు నార్కటియాగంజ్‌ముజఫర్‌పూర్ రైల్వే మార్గంలో పట్టాలపై కూర్చొని పబ్జీ ఆడుతుండగా అదే మార్గంలో వచ్చిన రైలు వారిపై నుంచి దూసుకువెళ్లింది. దీంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. యువకులు ఇయర్‌ఫోన్స్ పెట్టుకొని ఉండడం వల్ల తమ వైపు వస్తున్న రైలును గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. మృతులను ఫర్కాన్ ఆలం, సమీర్ ఆలం, హబీబుల్లా అన్సారీగా గుర్తించామన్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టానికి తరలించామని తదుపరి విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇటీవల పలువురు యువకులు ఈ విధంగా సురక్షితం కాని ప్రదేశాల్లో పరధ్యానంగా ప్రవర్తించడం వల్ల వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకూ ముప్పు కలిగిస్తున్నారని పోలీసులు ఆందోళన వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు బహిరంగ ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులు, అధికారులు పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు.

PMC By TATA TATA PROJECTS
Marketed By South Icon Group Your Trust Our Legacy
RICHMOND
LIVING SPACES
at ISNAPUR, (Patancheruvu)
COMING SOON....
A life worthy to be called Your Life



Project Highlights
Grand Club House | Half Basketball Court | Tennis Court | Badminton Court
Infinity Swimming Pool | Party Lawn | Kids Play Area | Business Lounge
Spa And Saloon | Super Market | ATM Centre | Gym | Conference Rooms
Banquet Hall | Jogging Track | Cricket Net | Open Amphitheater | Traffic Free Podium
Reading Lounge | Box Cricket | Creche Area For Kids | Squah Court
Skating Rink | Guest Rooms | Pool View Sundeck
For Offers and more details Contact
9652167668

రిపోర్టర్స్ కావలెను V3 NEWS విశ్వంభర తెలుగు దినపత్రిక
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

# పల్లెపట్టు పరిమళాలను వెదజల్లే..
# కవితల సంపుటి " ఆరుద్ర పురుగు "

కావ్య ప్రయోజనాన్ని పట్టుకోవడానికి పాఠకులు కనీస భాషా పరిజ్ఞానం కలిగినవారై ఉండాలి. అందులోని పదాలకు, దీర్ఘ సమాసాలకు, కఠినమైన వాక్యాలకు, అర్థాలు తెలిస్తేనే చదువరులకు కావ్య అంతరార్థం అవగతమవుతుంది. పఠితులకు గ్రంథస్త భాషకు సంబంధించిన కనీస అవగాహన ఉంటేనే కావ్య పఠనం సుసాధ్యం. వ్యవహారభాషలో వచ్చిన కావ్యాలకు ఇన్ని తెలిసుండాల్సిన అక్కర్లేదు. జానపదుల నోటి నుండి వచ్చే ప్రతి మాటను అక్షర బద్ధం చేస్తే, అది సకలజనుల పఠనీయ కావ్యమవుతుంది. నేటి ఆధునిక కాలంలో ఈ జన వ్యవహారశైలికి సంబంధించిన పదబంధాలు, సామెతలు, నుడికారాలు, జాతీయాలు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉద్యమ కాలం నుండి మనతో నిత్యం మమేకమవుతూనే ఉన్నాయి. ఎందరో కవులు, రచయితలు ఈ తెలంగాణ నుడికారపు కమ్మదనాన్ని ఒడిసిపట్టి కవనసేద్యం చేస్తున్నారు. అందునా గ్రామీణ వాతావరణ నేపథ్యం, పల్లె పరిస్థితులను వర్ణించే కావ్యాలు రాసే కవులు, రచయితలు బహు అరుదుగా ఉంటారు. కానీ పల్లెపట్టుకు చెందినవారు అసలు, సిసలు తెలంగాణ భాషా పరిమళాలను వెదజల్లుతూ, కవనసేవలో రాణిస్తున్న మట్టిబిడ్డ, అస్తిత్వకవి కూకట్ల తిరుపతి . ఈ మధ్య వీరి "ఆరుద్ర పురుగు" పుస్తకాన్ని బుక్ షెల్ఫ్ నుండి తీసి, కమ్మలు తిరిగేసాను. సందేశాత్మక కావ్య మనిపించింది. నాలుగు వాక్యాలు నాకు తోచినవి మీ ముందు ఉంచుతున్నాను. " ఆరుద్ర పురుగు" వయ్యి 37 కవితల సంపుటి. ఇందులో ప్రధానంగా పల్లె జీవన వర్ణన, ప్రకృతి చిత్రణ, వ్యవసాయ విధానం, పల్లెలో వున్న ఆచారాలు-సంప్రదాయాలు, ముడుపులు-మొక్కుబడులు, తెలంగాణ స్వరాష్ట్ర కాంక్ష-పోరాటాలు, వర్తమాన పరిస్థితులు, దళితులు-ఈసడింపులు, సమ్మక్క సారక్క జాతర, బతుకమ్మ పండుగ, చేతివృత్తులు మాయమవడం, చెరువులు కుంటల దీనస్థితి, బ్రాహ్మణవాద ఆధిపత్యం, ఓట్ల రాజకీయాలు తదితర అంశాలు తిరుపతన్న మదిని తొలచగా కవితలుగా రూపుకట్టించారు.




తిరుపతన్న గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగినాడు కనుక వీరికి కనిపించిన ప్రతి దృశ్యం కవితా వస్తువు అయింది. రచయిత ఊరిలోని జిలాల గుట్టను వర్ణిస్తూ "నిఖార్సయిన నల్లపూసల గుండ్లు/పల్లె తల్లికి ముత్తయిదువతనమిచ్చిన/ నల్లసరపుగుండ్లు" అని పల్లె ప్రక్కన ఉన్న గుట్ట రాళ్లను పల్లెతల్లి మెడలోని నల్లపూసల గుండ్లతో పోల్చడం కనిపిస్తుంది. శ్రావణ మాసంలో వంటలకు వెళ్లడం, రంగనాయకుల గుట్ట దొనలలో వండుకొని తినే విధానాన్ని ఇలా చెప్తాడు. "బండ సొరికెలెల్సిన రంగసామికి పబ్బతి వడ్తరు/ సిన్నయ్య పెద్దయ్య గద్దెలు పుదిచ్చి/బెల్లపు శాకనారగించి బోనం చెల్లించేది." నానమ్మ లచ్చవ్వను యాది చేసుకుంట "ఆచారవంతురాలు" కవితలో పోశమ్మకు బోనం చేసేదని, శివాలు తూలుకుంట వేపాకులను పసపస నమిలేదని, కండ్లు పెద్దగ చేసి పండ్లను పటపట కొరికేదని చెప్పారు. ఈర గోలవట్టి చిన్న పోరగాండ్లను వెన్నుల చరిస్తే, పెయ్యిల భయం పోతుందనే నమ్మకం ఉండేదని కవి తన బాల్యాన్ని నెమరు వేసుకుంటున్నారు. ఇప్పటికీ ఆషాఢ మాసపు బోనాలు, శ్రావణ మాసపు వన భోజనాలు మన తెలంగాణ ప్రాంత ఆచార వ్యవహారాలుగా కొనసాగుతున్నాయి.

"తెలంగాణామ్మున గడ్డి పోచయును సంధించెన్ క్రుపాణమ్ము" అని దాశరథి తెలంగాణలో పుట్టిన ప్రతీది చేవకలిగినదని తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చెప్పారు. ధిక్కారం, ఎదిరించే గుణం ఈ నేలలో పుట్టిన ప్రతి ప్రాణికి ఉందంటాడు. ఈ సందర్భంగా 2010లో జరిగిన ఒక సంఘటన గుర్తుకు వస్తున్నది. తెలంగాణ సకల జనుల సమ్మె ఉధృతంగా నడుస్తున్న కాలమది. కూకట్ల తిరుపతి, నేను, రమణారెడ్డి, రాజన్న అప్రెంటీసు టీచర్లగానే కొనసాగుతున్నాము. ఇంకా మా సర్వీసు రెగులరైజేషన్ కాలేదు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా తిరుపతన్న నాయకత్వంలో మేము వీణవంక మండలంలో జరిగిన ధర్నా కార్యక్రమాలలో నిత్యం చురుకుగా పాల్గొన్నాము. అతను తెలంగాణ రచయితల వేదిక, తెలంగాణ జాగృతిలో కీలకంగా కొనసాగుతూ, తెలంగాణ ఉపాధ్యాయ ఐక్య కార్యాచరణ సమితిలోనూ కీలకంగా పని చేసేవారు. ఈ కార్యక్రమాలను ఇంటెలిజెన్స్ పోలీసులు రహస్యంగా వీడియో తీసి, ప్రభుత్వానికి పంపేవారు. తిరుపతన్న అప్రెంటిస్ టీచర్ అయి వుండి కూడా కేసులకు, అరెస్టులకు బెదరలేదు. సస్పెండ్ అయినా ఉద్యమాన్ని వీడేదిలేదనేవారు. ఇదీ ఈ కవికి ఉన్న కమిట్మెంట్. ఈయనతో కలిసి స్వరాష్ట్ర పోరులో పాల్గొనడం గొప్ప అనుభూతి. దీనిని ప్రత్యక్ష పోరాట సంఘటనగా చెప్పవచ్చు. ఇట్టి ఎదిరించే ధోరణి ఉంది కాబట్టే "హైదరాబాద్ సిర్ఫ్ హమారా" కవితలో "హైదరాబాద్ నీ యబ్బ జాగీరు గాదు/ఇగ మీ నఖరాలు సాగయి బిడ్డా/అరిచి కీకలతో పెడబొబ్బలు వెట్టినా/మీ సెవులకినిపిత్త లేదా?/ ఛలో.. ముల్లెమూట సదురుకొని/ జెప్పన పిల్లజెల్లతో బైలెల్లుర్రీ/ఇంకా సోంచాయించితే..?/ గండిమైసమ్మ కాడ గావువడ్తం బిడ్డా!" అని గద్గద స్వరంతో హెచ్చరిస్తాడు. "కొత్త కాంతి రేఖ" కవితలో 1969వ సంవత్సరం నుండి 2014 దాకా జరిగిన ఉద్యమ స్వరూపాన్ని కళ్లకు కట్టినట్టు కవి తనదైన శైలిలో ఈ రకంగా అభివ్యక్తీకరించారు. "చాపకింద నీరై నిల్చిన/అహంకారపు ప్రతి రూపాలను/మంట్లె గలిపిన మిలీనియం మార్చ్/ అస్తిత్వ పునాదుల ఎన్కులాడిన టార్చ్/సాగరానికి హారం అవ్వడానికి/ఉసిల్ల పుట్ట పలిగినట్టు/ఊళ్ళకూళ్ళు పువ్వులయి కదిలనయి" అని సాగరహారం, మిలీనియం మార్చ్ , సడక్ బంద్ వంటి కార్యక్రమాలు ఎలా ఉద్యమ వ్యాప్తిని చాటినాయో వివరించారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై సంవత్సరాలు గడిచినా, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి ఇంకా పోవడంలేదు. అధికారులు ప్రతీనెల చివరి రోజు సివిల్ రైట్స్ డే జరుపుతారు. దళితకాలనీల్లో సహపంక్తి భోజనాలు పెడతారు. అయినా అక్కడి దుస్థితి మారుతలేదు. ఇవన్నీ గ్రహించిన కవి తిరుపతన్న "అయిదవవాన్నే నేను" అనే కవితలో పంచముడి దీనావస్థను సమాజంలో అతడి పాత్రను చిత్రించిన విధము శ్లాఘనీయం. "పీనుగుల పెనేసుకొన్న పీరితిని/బొక్కబోర్లేసే బొందును/ఎల్లెల్కల కాలేసే కాట్నంను/ కొర్కాసుల మర్లేసే కాటి కాపరి నేనే/అవ్వవోల్లెవడ్డ కడగొట్టు పండును/నలుగురన్నల తోడ మొల్సిన/ అయిదవ దాన్నే?నేను!" ఈ దేశ మూలవాసీనే నేనని ప్రకటించుకున్నారు. ఆర్యుల పెత్తనాలు ఇక చెల్లవని హెచ్చరిస్తారు. నీరటికాడు, తలారోడు, కైకిలోడు అని నీచంగా పిలుస్తారని బాధపడతారు. "ఊరికి ఆవల ఇసిరేసినట్టు/తాటికమ్మల కప్పు/ఈతకమ్మల దడి" ఇదే తన ఆవాసమనీ, ఎవరికీ పట్టని బ్రతుకులు తమవని దీనగాథను ఎల్లవోసుకున్నారు. జాషువా గారు "గబ్బిలం"లో పంచముడి బ్రతుకు చిత్రాన్ని వర్ణించిన విధంగా ఈ" ఆరుద్ర పురుగు" కవితా సంపుటిలో కవి తిరుపతన్న వారి జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. అందుకే తిరుపన్నను "అభినవ జాషువా"అని పిలువాలనిపిస్తోంది నాకీ సందర్భాన. ఈ కవి గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగివాడు కాబట్టి వీరికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం వుంది. పచ్చని పంట పొలాలు, చెట్లు, గుట్టలు, కాలువలతో మమేకమైన జీవితముంది. అందుకేనేమో సునిశిత దృష్టిని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరికి అపురూపమైన అందమైన జీవి ఆరుద్ర పురుగు కంటపడింది. మహాకవి శ్రీశ్రీ గారు "కుక్కపిల్ల, అగ్గి పుల్ల, సబ్బు బిళ్ళ కాదేదీ కవితకనర్హం" అన్నట్లు వీరు ఎంచుకున్న కవితా వస్తువు చిన్ని ఆరుద్ర పురుగు."పునాసకు పురుడు వోసినంక/ పిలుద్దామన్న పలుకయి/కలుద్దామన్న కనబడయి/ యిసప్పురుగు గాదాయే/యిపసారి పురుగు". అని ఈ ఆరుద్ర పురుగుల పుట్టుకను, జీవన క్రమాన్ని వెల్లడిస్తారు. ఇంత అద్భుతమైన చిరుజీవిపైన దృష్టి కేంద్రీకరించి, వీటిని వర్ణించి చెప్పిన ఏకైక కవి కూకట్ల తిరుపతన్న అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.


తెలంగాణలో చెట్లను, పుట్టలను, పూలను, రాళ్లను దేవతల రూపంలో మొక్కడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఆడబిడ్డలు పెద్ద ఎత్తున సంబురంగ జరుపుకునే అతిపెద్ద పండుగ "బతుకమ్మ పండుగ". దీన్నికవి "బతుకు పూల సోగడ"అనే కవితలో చక్కగా వివరించారు. "గుట్టంత చెట్టయి/గుమ్మంత గుబురు యిగుర్ల తంగేడు తుట్టెలు/చేరిగి పోసిన పస్పు రాశుల కల్లాలే!"అని ఎంతో మనోహరంగా వర్ణించాడు. తంగేడు, గునుగు, గుమ్మడి పూలు, గోరంటలు, చామంతులు, కట్లపూలతో బతుకమ్మని అందంగా పేర్చే తీరును కవిత్వీకరించాడు. దీంట్లో సత్తు ముద్దల కమ్మదనాన్ని ఇమిడ్చాడు.

ఇంకా ఈ సంపుటిలో వ్యవసాయం కునారిల్లిన తీరును వివరించారు. వ్యవసాయ భూములన్నీ సెజ్ ల రూపంలో, అపార్ట్ మెంట్లుగా రూపాంతరం చెందిన విధానాన్ని అభివృద్ధి అని చెప్పుకుంటున్నారని, ప్రపంచీకరణ పెడధోరణిని నిరసిస్తాడు. ఐదేండ్లకోసారి ఎన్నికల పేరిట నాయకులు చేసే మోసపు వాగ్దానాలను నమ్మవద్దని పిలుపునిచ్చారు. "నిరీక్షణ, నేను కలగంటున్న" అనే శీర్షికలతో కవి స్వరాష్ట్రం సిద్ధించాలనే కాంక్ష వెలిబుచ్చారు. స్వయాన ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి కాబట్టి రాబోయే తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడే ఎలా ఉండాలో స్వప్నించారు. ఈ కలలు ఎన్నటికైనా నిజం కావాలని కోరుకుందాం. ఇలా ఎన్ని పేజీలు రాసిన ఈ పుస్తకం గురించి ఒడిసే తట్టు లేదు. అయినా కొన్ని అంశాలను మాత్రమే స్పృశించడం జరిగింది. మొత్తంగా తిరుపతన్న కవిత్వం గురించి చెప్పాలంటే వీరు ఎక్కడ అణచివేత వున్న, ఆవేదన వున్న అక్కడ ప్రత్యక్షమవుతారు. మూలాలు వెతికి సమస్య సాధనకు నడుం బిగిస్తారు. న్యాయం కోసం ఎంతటి వారినైనా ఎదిరించడం, ధిక్కరించడం వీరి నైజం. జన వ్యవహారంలో మాటలను కవిత్వీకరించి ఇవీ మన తెలంగాణా పదాలు, జాతీయాలు, సామెతలు,నానుడులు అని సగర్వంగా చెప్పే నిఖార్సయిన తెలంగాణకవి. బహుజన జాతి గర్వించదగ్గ రచయిత మన తిరుపతన్న. కాళోజీ గారన్నట్టు "బడి పలుకుల భాష కాదు. పలుకుబడుల భాష కావాలి" అని అనునిత్యం తన రచనల ద్వారా అణగారిన వర్గాలను మేల్కొలుపుతూ, మన తెలంగాణా భాషా వారసత్వాలను సజీవంగా విశ్వవ్యాప్తం చేస్తూ , భవిష్యత్తు తరాలకు అందజేయాలని పరితపిస్తున్న కవి కూకట్ల తిరుపతి గారు అభినందనీయులు. సొక్కం వంటి సక్కదనాల మన తెలంగాణ భాషలో మరిన్ని పుస్తకాలు వెలువరించాలని కోరుకుంటున్నాను. ఈ పుస్తకం కినిగె. కామ్ అంతర్జాలంలో సరసమైన ధరకు అందరికీ అందుబాటులో ఉంది.



- సింగం సత్యనారాయణ
తెలుగు భాషోపాధ్యాయులు,
కరీంనగర్

# విలువలు నేర్పే కథలు - జర్నీ




పిల్లలకు కథలు అంటే ఎంతో ఇష్టం. కథల ద్వారా నైతిక విలువలు నేర్చుకోవచ్చు. మనలో సృజనాత్మకత వెలికి తీయవచ్చు. పిల్లల కోసం పెద్దవాళ్లు కథలు రాస్తుంటారు కానీ పిల్లల కోసం పిల్లలే కథలు రాస్తే అవి మరింత ఆసక్తికరంగా ఉంటాయి. అట్లా రాసిన కథలే 'జర్నీ'. వట్టిమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల యాత్ర నేపథ్య కథలు జర్నీ. కథలన్నీ చాలా బాగున్నాయి. నేను కథ రాయలేదు అంటూ జాలనందిని రాసిన కథ పెద్దాయన తరువాత చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తుంది. 60 ఏళ్ల క్రితం విహారయాత్రకు పోయిన తాత ఆనాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషం వ్యక్తం చేయడం ఈ కథలో కనిపిస్తుంది.

తొమ్మిదవ తరగతి చదివే బొబ్బలి జ్యోతి మహేష్ లేరా అనే కథ రాసింది. తాను టూర్ వెళ్తున్నట్టు కలగంటూ మహేష్ యాత్ర విశేషాలు ఊహించుకోవడం ఈ కథలో కనిపిస్తుంది.

దార శివ రేణుక తమ్ముని కోసం అనే కథ రాసింది. తన తమ్ముని కోసం బొమ్మను దొంగిలించిన అన్న గురించి రాసింది. కథ చివరలో దొంగతనాలు చేయడం తప్పు అని తెలియజెప్పింది. తమ్ముడు పై ప్రేమను ఈ కథలో చూపించారు.

పల్లపురిషిత రాసిన కథ హలో అమ్మ... తప్పిపోయిన తన తమ్ముడు జాతరలో కనిపించినప్పుడు సహస్ర అనే అమ్మాయి పొందిన సంతోషం ఈ కథలో కనిపిస్తుంది. తాను పొందిన బహుమతి డబ్బుతో తన చెల్లెను టూర్కు పంపించిన కథ నూనె నందిని రాసిన త్యాగమయి. ఈ కథ ద్వారా అక్కాచెల్లెళ్లు ఒకరికొకరు సహాయ సహకారాలు త్యాగబుద్ధితో ఉండాలని తెలిపింది. వెన్నపూసల భవ్య రాసిన కథ కొత్త వెలుగులు. ఈ కథలో మన ఇంట్లో ఉండే తాత నాయనమ్మ మొదలైన ముసలివాళ్లను ప్రేమగా చూసుకోవాలని చెప్పింది.

నర్రా మణిధర్ రెడ్డి అయ్యో సిరి అనే కథ రాశాడు. టూర్కు వెళ్లినప్పుడు తన స్నేహితురాలికి ముల్లు గుచ్చుకుంటే సహాయం చేసిన తన్మయి గురించి ఈ కథలో చెప్పారు. చిన్న చిన్న గొడవలు ఉన్నా స్నేహం విడిచి పెట్టొద్దు అనేది ఈ కథ చెప్పిన నీతి. బాతుక చందన రాసిన పట్టుదల కథలో జాతరలో గుడి వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే అమ్మాయి కష్టపడి చదివి డాక్టర్ అయినట్లుగా రాసింది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ కథ చెబుతుంది. విహారయాత్రలో గాయపడిన కోతిని చూసి మానవత్వంతో స్పందించి వైద్యం చేయించినట్లుగా దేశ గాని మహేశ్వరి కుట్టి కథలో రాసింది. బెల్లపు ప్రవల్లిక రాసిన మూగ పిల్లవాడు కథలో తనకు దొరికిన బంగారు గొలుసును నిజాయితీగా అందజేయడానికి ప్రయత్నించిన పిల్లవాడిని అపార్థం చేసుకునే కథ. ఎవరిని తొందరగా అపార్థం చేసుకోవద్దని ఓపిక అవసరం అని ఈ కథ తెలుపుతుంది. నిజాయితీగా జీవించాలని కూడా ఈ కథ చెప్తుంది.

దేశ గాని రాకేష్ క్షమించండి సార్ అనే కథ రాశాడు. రాము వేణు అనే విద్యార్థులు క్రమశిక్షణ లేకుండా ఉండడం వల్ల జరిగే నష్టాన్ని ఈ కథ చెప్పింది. ఎప్పుడైనా ముందు చెప్పిన మాటలు వినాలి. లేకపోతే తీరా ఇబ్బంది కలిగినప్పుడు బాధపడితే లాభం ఉండదు. ఎవరైనా మనకు మంచి చెబితే తప్పక వినాలి అని ఈ కథ సందేశం ఇస్తుంది. కొమ్రాజు ప్రఖ్యాత్ ముడుపులు అనే కథ రాశాడు. సీత విహారయాత్రకు వెళితే తప్పిపోయిన వాళ్ళ అన్న దొరకడం ఈ కథలో కనిపిస్తుంది. ముఖ్యంగా స్నేహితుల వల్లనే వాళ్ళ అన్న దొరికాడని సీత ఎంతో సంతోషిస్తుంది. మంచి స్నేహితులు ఎంతో అవసరమని ఈ కథ తెలియజేస్తుంది.

ఉప్పునూతల రిషి రాసిన చేసిన మేలు కథలో రాజు విజయ్ ల స్నేహం ఎంతో నచ్చింది. విజయ్ రాజుకు చేసిన మేలుకు ప్రతిఫలంగా రాజు విజయ్ కి కూడా మేలు చేశాడు. స్నేహం అంటే ఒకరికి ఒకరు అర్థం చేసుకుని కలిసిమెలిసి ఉండడం అని ఈ కథ ద్వారా తెలుస్తుంది.

ముకుందా పరమేశ్వరి రాసిన కథ పేరు జర్నీ. తల్లిదండ్రులతో కలిసి యాత్రకు వెళ్లడం కంటే స్నేహితులతో కలిసి వెళ్లడం వల్ల ఎక్కువ విషయాలు ఎక్కువ ఆనందం పొందుతామని ఈ కథ తెలుపుతుంది.

సాదం సాయికుమార్ రాసిన కథ పేరు 'రాకేష్ వాళ్ళ నాన్న ' విహారయాత్రకు పోయి మంచి విషయాలు తెలుసుకోవడం వల్ల సెల్ ఫోన్ చూడడం తగ్గించారని, మంచి స్నేహితులతో స్నేహం చేసి బుద్ధిమంతుడు అయ్యాడని రాకేష్ లో వచ్చిన మార్పును చక్కగా వివరించాడు.

సిరిపంగి జ్ఞానేశ్వరి మేడి రిషిత ఇద్దరు కలిసి రాసిన కథ ఇద్దరు స్నేహితులు. ఊరు విడిచి వెళ్లిపోయిన తన చిన్ననాటి స్నేహితురాలు టూర్ వెళ్ళినప్పుడు అనుకోకుండా కలిస్తే ఎంత సంతోషం ఉంటుందో ఈ కథ చెప్పింది.

వెన్నపూసల హర్షిత రాసిన కథ శభాష్ పిల్లలు. చాలామంది డబ్బు దొరికితే లెక్కలేని ఖర్చు పెడతారు. కానీ రమేష్, మధు మాత్రం తమకు దొరికిన డబ్బు అనాథాశ్రమానికి ఇవ్వాలనుకున్నారు. చిన్న వయసులో పెద్ద మనసును చాటుకున్న పిల్లల కథ ఇది.

కుంచపు కావ్య రాసిన కథ మొక్కులు. వందల కొద్ది భక్తులు గుడికి ఎందుకు వస్తున్నారు అనే ఆలోచించిన పిల్లల కథ ఇది. తమ కోరికలను తీర్చుకోవడానికి మొక్కులు చెల్లించడానికి వస్తున్నారని తెలుసుకొని ఆశ్చర్యపోతారు. ఏ విషయాన్ని అయినా జాగ్రత్తగా పరిశీలించడం అవసరం అని ఈ కథ ద్వారా తెలుస్తుంది.

జాల నవ్య శ్రీ రాసిన కథ ఓదార్పు. ఆపదలో ఉన్న స్నేహితులకు ఓదార్పు ఇవ్వాలి అని ఈ కథలో తెలియజేస్తుంది.

ఈ పుస్తకంలోని కథలన్నీ అనేక విలువలను నేర్చుకోవడానికి ఉపయోగపడతాయి. విహారయాత్రకు వెళ్లినప్పుడు చూసిన విషయాలు కూడా కథల రూపంలో రాయవచ్చని ఈ కథలు తెలియజేశాయి. ప్రతి పాఠశాల గ్రంథాలయంలో ఈ పుస్తకం ఉండాలి. ఈ కథలు చదవడం ద్వారా చదువుపై ఆసక్తి పెరుగుతుంది. సెల్ ఫోన్ చూడడం తగ్గిపోతుంది. క్రమశిక్షణ అలవర్చుకోవచ్చు. మంచి అలవాట్లు పెంపొందుతాయి. జర్నీ పుస్తకంలో కథలు రాసిన కథకులు అందరికీ అభినందనలు.



- చనగాని సాత్విక
ఎనిమిదవ తరగతి
జడ్పీహెచ్ఎస్ తాటికల్,
నకిరేకల్ మండలం నల్గొండ జిల్లా

# సావిత్రిబాయి పూలే.. ప్రపంచానికి ఆదర్శం

- ప్రజా, ఉద్యోగ, జేఏసీ బీసీ సంఘాల ఆధ్వర్యంలో నివాళులు
- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






**విశ్వంభర, షాద్ నగర్:** సావిత్రిబాయి పూలే యావత్ ప్రపంచానికి ఆదర్శం అని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. చదువుల తల్లి సరస్వతి సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి నివాళులు అర్పించారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు ప్రజా ఉద్యోగ సంఘాలతో పాటు జర్నలిస్టులు బీసీ సంఘం నేతలు హాజరై సావిత్రిబాయి పూలేలకు పెద్ద ఎత్తున పూలమాలలతో ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని ఆర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.సావిత్రీబాయి ఆశయాల సాధనకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని శంకర్ తెలిపారు. ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసమే రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వేను పూర్తి చేశామన్నారు.మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళా టీచర్లు సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి,కొంకళ్ల చెన్నయ్య, బాలరాజు గౌడ్, అగ్గనుర్ బస్వము, ఇబ్రహీం, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే మోహన్,జాంగారి రవి, ఖదీర్,తుపాకుల శేఖర్, బాధే పల్లి సిద్దార్థ,దిలీప్ కుమార్, విర్లపల్లి అన్వర్, శ్రీనివాస్ రెడ్డి, బుడ్డ నర్సింహులు, మనపతి ప్రదీప్, మంగ అశోక్, మదవులు యాదవ్,గడ్డం శ్రీనివాస్ , ముబారక్,శ్రీహరి గౌడ్, శేఖర్, లింగారెడ్డి గూడ అశోక్, సుఖ్యా నాయక్,సక్రు నాయక్, జగదీష్, సాయి వంశీ,బూర్గుల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,మార్గం రాజేష్, రవితేజ చిన్న, వాసు, జేఏసీ నేతలు జనార్ధన్, మన్నారం నరసింహులు, పౌర హక్కుల నాయకులు తిరుమలయ్య, రవికుమార్, రాములు, మార్కెట్ కమిటీ డైరక్టర్ కర్ణకర్, నక్క బాలరాజు, రాము, నర్సింహులు నివాళులు అర్పించారు.

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సావిత్రిబాయి బాలికా విద్య కోసం చేసిన కృషి, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**విశ్వంభర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే గారితో కలిసి ఎంతోమందికి విద్యను అందించిన మహనీయులు. మన దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయం వారి జీవితం.పూలే ఇద్దరు దంపతులు సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఎన్నో పాఠశాలను ప్రారంభించి ప్రతిఒక్కరికీ అక్షర జ్ఞానం చేసారు. అలాంటి మహానియురాలిని వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మరియు బీఎల్ఆర్ బ్రదర్స్ , ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రి పూలే జయంతి వేడుకలు

**విశ్వంభర, త్రిపురారం:** త్రిపురారం మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశానుసారం సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల అధికారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయురాలైన సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సమాజంలో మహిళలకు ఎంతో గౌరవప్రదమైన స్థానాన్ని చేకూర్చిందని, అణగారిన జీవితాలలో వెలుగులు నింపిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ తన సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాల్సీదార్ ప్రమీల, ఎంపీడీఓ విజయ కుమారి, ఎం.ఈ.ఓ.రవి నాయక్,ఏ.పీ.ఓ .శ్యామల, పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను అధికారులు సన్మానించారు.

### చిట్కుల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**విశ్వంభర, సంగారెడ్డి:** మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోనీ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె "గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని తెలియజేశారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

### సురేష్ మాదిగ ఆధ్వర్యంలో..

**విశ్వంభర, మహదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వైద్యశాల ఆవరణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వైద్యశాల సూపరింటెండెంట్ గంట చంద్రశేఖర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కోట రాజబాబు మాట్లాడుతూ సావిత్రిబాయి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. మరియు సింగిల్ విండో ఛైర్మన్ చల్ల తిరుపతయ్య పూలమాలవేసి సమాజంలో స్త్రీలకు సమానత్వం కోసం పోరాడి, సమాజం స్త్రీల పట్ల చూపుతున్న వివక్షను తెలుపుతూ చదువు విలువను ఆనాడే నేర్పిన మహాత్మురాలని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘం నాయకులు బీసీ కుల సంఘ నాయకులు గడ్డం స్వామి, బేడ బుడగ సంగా నాయకులు కొండపల్లి రాములు, వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు శేఖర్, మైనార్టీ నాయకులు నయుం, వైద్యశాల సిబ్బంది దళిత సంఘ సీనియర్ నాయకులు వివిధ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొని పూల మాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.










## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**విశ్వంభర, నార్కట్ పల్లి:** ఆరు రోజుల క్రితం మండలంలోని అక్కినేపల్లి గ్రామంలో డీసీఎం బైక్ ఢీకొన్న ఘటనలో తీవ్రగాయాల పాలై హైదరాబాదులోని ఒక దవాఖానలో చికిత్స పొందుతున్న దైద పరమేష్ అనే యువకుడు నిన్న మృతి చెందాడు. యువకుని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి నార్కట్ పల్లి, మోత్కూరు రహదారిపై తరచూ ఏదో ఒక ప్రమాదం జరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ రహదారిపై వాహనాల రద్దీ. విపరీతంగా పెరిగిపోవడంతో ప్రమాదల సంఖ్య కూడా పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే రహదారి విస్తరణ చేపట్టాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

## గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, బోడుప్పల్:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ గంగపుత్ర సంఘం వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ , మేయర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో గంగపుత్ర సంఘ సభ్యులందరూ కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. గంగపుత్ర సంఘం వారికి ఎలాంటి సమస్యలు ఉన్న ముందుండి పరిష్కరిస్తామనీ, తమ వంతు సహాయం తప్పకుండా చేస్తామని వజ్రష్ యాదవ్ తెలిపారనీ అన్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర బాలరాజ్, ప్రధాన కార్యదర్శి బంగారి కొమర స్వామి, కోశాధికారి నాగుల లింగమూర్తి, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథం, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**విశ్వంభర, నాగారం:** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నాగారం ఎస్ఐ అయిలయ్య మండల కేంద్రంలో పసునూర్ మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్, మత్తుమందులు, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ఐ అయిలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు. ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి చంద్రబాబు గారు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ఎల్లయ్య, రాము హొంగార్డ్ వీరు నాయక్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ,చారి, గురులింగం, నాగార్జున ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భూకంపంతో అతలాకుతలమైన వనాటుకు భారత్ సహాయం



**విశ్వంభర, బషీర్ బాగ్:** వనాటులో 7.4 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా ఆ దేశానికి భారత్ 5 లక్షల డాలర్ల తక్షణ సహాయ సహాయాన్ని ప్రకటించింది. ఈ చర్య గ్లోబల్ సౌత్ పట్ల భారతదేశం నిబద్ధతను, ఫోరం ఫర్ ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ (ఎఫ్ఐపీఐసీ) తో దాని నిమగ్నతను నొక్కి చెబుతుంది.2024 డిసెంబర్ 17న దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వనాటు తీరంలో సంభవించిన భారీ భూకంపం భారీ విధ్వంసానికి దారితీసి, గణనీయమైన ప్రాణ, ఆస్తినష్టానికి దారితీసింది. ద్వీప దేశం పునర్నిర్మాణం సహాయక చర్యలకు మద్దతు ఇవ్వడానికి భారతదేశం నుండి ఆర్థిక సహాయం లక్ష్యంగా పెట్టుకుంది.భారత-పసిఫిక్ దీవుల సహకార ఫ్రేమ్వర్క్ కింద సన్నిహిత మిత్రుడిగా, భాగస్వామిగా, వనాటులోని స్నేహపూర్వక ప్రజలకు సంఘీభావంగా, వారి సహాయ, పునరావాసం, పునర్నిర్మాణ ప్రయత్నాలకు మద్దతుగా భారత ప్రభుత్వం 500,000 డాలర్ల సహాయ సహాయాన్ని అందిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడిన కష్ట, వినాశన సమయాల్లో వనాటుకు భారత్ అండగా నిలిచిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. 2019 నవంబర్లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనిషియేటివ్ (ఐపీఓఐ) ప్రధాన స్తంభాల్లో ఒకటి విపత్తు ప్రమాద తగ్గింపు, నిర్వహణ. మానవతా సహాయం విపత్తు ఉపశమనం (హెచ్ఏడీఆర్) అందించడానికి భారతదేశం కట్టుబడి ఉంది. ఈ ప్రాంతంలో బాధ్యతాయుతమైన స్థిరమైన ప్రతిస్పందనగా కొనసాగుతోంది.ప్రకృతి వైపరీత్యాల బారిన పడిన దేశాలకు భారత్ నిరంతరం సహకరిస్తోంది. ఈ సహాయం అంతర్జాతీయ సమాజానికి, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ కు భారతదేశం దృఢమైన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొంది.

## ఐఐఐడీ వేడుకల్లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు



**విశ్వంభర, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియల్ డిజైనర్స్ (ఐఐఐడీ) హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను, సృజనాత్మకతను సగర్వంగా ప్రదర్శించి పలువురు మన్ననలను అందుకున్నారు. ప్రఖ్యాత డిజైనర్ గీత బాలకృష్ణన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు నిపుణులు ఉత్సాహంగా పాల్గొని, హైదరాబాద్ లోని డిజైన్ కమ్యూనిటీ ఐక్యతను చాటిచెప్పారు.గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా, అధ్యాపకులు అభిషేక్ కుమార్ సింగ్, స్నిగ్ధా రాయ్ లతో పాటు విద్యార్థులు అనుశ్రీ కలకుంట్ల, భవ్యరెడ్డి, సూర్యకుమారి తదితరులు ప్రాతినిధ్యం వహించారు. ప్రాథమిక దశలోనే అత్యంత ప్రతిభ కనబరిచిన భవ్యరెడ్డి, స్నిగ్ధ రాయ్ బృందం, ప్రతిష్టాత్మక తుది పోటీకి చేరుకుని మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. విజేతలుగా ట్రోఫీతో పాటు పది వేల రూపాయల నగదు పురస్కారాన్ని వారు అందుకున్నారు. ఐఐఐడీ వ్యవస్థాపక దినోత్సవం ఇంటీరియర్ డిజైన్ కమ్యూనిటీలోని అసాధారణమైన ప్రతిభకు నిదర్శనంగా నిలవడమే గాక, గీతం యొక్క విజయాలు ప్రముఖంగా నిలిపాయి. ఇందులో పాల్గొన్న వారందరూ ప్రదర్శించిన అంకితభావం, సృజనాత్మకత, ఆవిష్కరణలు, ఇంటీరియర్ డిజైన్ లో స్నేహం, శ్రేష్ఠత స్ఫూర్తిని పెంపొందించాయి. ఈ కార్యక్రమం గీతం, విస్తృత డిజైన్ కమ్యూనిటీ మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేయడమే గాక, ఇంటీరియర్ డిజైన్ విద్యలో సృజనాత్మకత, శ్రేష్ఠతను పెంపొందించడంలో విశ్వవిద్యాలయ తిరుగులేని నిబద్ధతను చాటి చెబుతోంది.

## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేఎల్ఆర్



**విశ్వంభర, ఎల్బీనగర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నేతృత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపితం చేస్తాం అని అన్నారు. నూతనంగా చేపట్టబోయే నియోజకవర్గం పనులకు త్వరగా ఆమోదం తెలపాలని, నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది.

# సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం

## ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకాష్ నాయక్

**విశ్వంభర, షాద్ నగర్:** తరతరాలకు తరగని విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే జీవితం, కృషి భారతీయ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా హక్కుల కోసం నిలిచిన మైలురాయిగా నిలిచాయని ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకాష్ నాయక్ అన్నారు. మండల కార్యాలయం ఎదుట సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనాటి ఆ కాలంలో ఎదుర్కొన్న కష్టాలు, విపత్కర పరిస్థితులను అధిగమించి బడుగు, బలహీన వర్గాలకు విద్యా జ్యోతిగా వెలిగిందన్నారు. నేటి యువత సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ఆవశ్యకత ఉందన్నారు. అసమానతలను తొలగించి, సమాన హక్కులు కల్పించే దిశగా యువత దూకుడుగా ముందుకు రావాల్సి ఉందన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత, విద్యా ప్రాముఖ్యతను ప్రచారం చేయడం, ఆచరణలోకి తేవడం ఆమెకు నిజమైన గౌరవ నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని ఏఐఎస్ఎఫ్ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్, సంతోష్, ప్రవీణ్ , దిర్షిణం శంకర్, ఎస్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వంభర, ఖైరతాబాద్: హైదరాబాద్ ఖైరతాబాద్ వద్ద గల పెద్ద గణేష్ సమీపంలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి గంగాధర్, రాజ్ కుమార్, రాకేష్, కేశవరావు, ప్రవీణ్, శ్రీకాంత్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.

**విశ్వంభర, హైదరాబాద్:** సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ జూబ్లిహిల్స్ నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### కలెక్టరేట్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**విశ్వంభర, మహబూబాబాద్:** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోనీ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీరబ్రహ్మాచారి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, సీపీఓ సుబ్బారావు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, డీహెచ్ఓ మరియన్న, డీపీఓ హరిప్రసాద్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, భద్రకాళి పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**విశ్వంభర, షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ తాలూకా జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో సంయుక్తంగా భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలు చదువుకుంటేనే అన్ని రంగాలలో ముందుంటారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో జేఏసీ నాయకులతోపాటు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మహిళా సాధికారత,మహిళా శక్తినీ గుర్తించలేకపోయారు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనలో భాగంగా సావిత్రిబాయి పూలే ఆశయాలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసీ తాలూకా ఛైర్మన్ ఎం.జనార్ధన్, కన్వీనర్ నక్క బాల్ రాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్, ఎంఈఓ. మనోహర్, తిరుమలయ్య, గొర్ల రాము, మందారం నరసింహులు తదితరులు పాల్గొని ఆమె ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామన్నారు.







### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**విశ్వంభర, కేశంపేట:** కేశంపేట మండల మహిళాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని వేడుకను కేశంపేట మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండలం ఎమ్మార్వో ఆజాం అలీ ఖాన్ ఎంపీవో కిష్టయ్య సూర్య ప్రకాష్ చారి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నం శ్రీధర్, రెడ్డి ఫిషర్మెంట్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్, తుమ్మల గోపాల్ ముదిరాజ్, కరుణాకర్ రెడ్డి, కే మలేష్, ఓ బి సి సెల్, రావుల పెంటయ్య, ఏదిరా నాగేష్, నర్సింలు ముదిరాజ్, కొండారెడ్డిపల్లి ముదిరాజ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కోడూరు రాములు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అల్వాల ప్రకాష్ గౌడ్, గోపని భీమయ్య, తైద పర్వతాలు, జి రాణి, గ్యారే సురేష్, హరీశ్వర్ రెడ్డి, రిప్పిశెట్టి సుదర్శన్, లింగం ముదిరాజ్, రామ్ రెడ్డి, సోప్పరి జంగయ్య, మంగలి శంకర్, దిద్దుల ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అధికారికంగా నిర్వహిస్తున్నాం

**విశ్వంభర, హైదరాబాద్:** సావిత్రిబాయి పూలే 149వ జయంతి ఉత్సవ కమిటీ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రబారతిలో జరుగుతున్న సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళ ఇంటికే పరిమితం కాదని సావిత్రి భాయి పూలే నిరూపించారు. చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రి భాయి పూలే. ఆదివాసీ బిడ్డ రాష్ట్రప్రతి గా ఉన్నారు. పది సంవత్సరాలుగా సావిత్రిబాయి పూలేని గుర్తించలేదు కానీ నేడు సీతక్క చొరవతో సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా సాధించుకున్నాం. సీతక్క ను..నిన్నటి దాకా సమ్మక్క సారక్క అనుకున్నాను ..కానీ మరో అడుగు ముందుకు వేసి అభినవ సావిత్రిబాయి పూలే లా సీతక్క నిలిచారు అని కవి జయరాజు అన్నాడు. ప్రజాభవన్ లో సంచార చేపల విక్రయ వాహనాల ప్రారంభోత్సవము జరిగింది. మొదటి విడుదల భాగంగా 25 వాహనాలను మంత్రి సీతక్క, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సీతక్క మాట్లాడుతూ భార్యభర్తలు రోజంతా పనిచేసినా సాయంత్రం భార్య మాత్రమే ఇంట్లో పని ఎందుకు చేయాలి. ఇద్దరూ చేయాల్సిందేనని అన్నారు. మహిళా సంఘాలకు లోన్ భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని, 17 రకాల వ్యాపారాలతో మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని, నాణ్యత, మంచి రుచి తో ఆరోగ్యకరమైన చేపల వంటకాలు తయారుచేయండని సీతక్క అన్నారు. మీ ఫిష్ ఫుడ్ కు మంచి బ్రాండ్ క్రియేట్ కావాలి..100 శాతం సక్సెస్ రేట్ ఉండాలన్నారు. అమ్మ చేతి వంటకు మారుపేరు గా ఇంధిరా మహిళా క్యాంటీన్ లు ఉండాలని. సంచార చేపల విక్రయ వాహనాల్లో వ్యాపారాలు విజయవంతం కావాలని, మండల కేంద్రం వరకు ఈ వ్యాపారం వెళ్లాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

### చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే

**విశ్వంభర, ఎల్బీనగర్:** ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రి పూలే అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. శుక్రవారం నాగోల్ కృష్ణవేణి స్కూల్ లో జరిగిన సావిత్రి బాయి జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికై పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రి బాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్, బ్రహ్మయ్య ,కన్వీనర్ మద్దెల వినయ్ కుమార్, ఎల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

### అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో..

**విశ్వంభర, మహదేవపూర్:** అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మాజీ సర్పంచు శ్రీపతి బాబు మాట్లాడుతూ మన దేశంలో వేలాది సంవత్సరాలుగా శూద్ర, అతిశూద్రులను, మహిళలను విద్యకు, సంపదకు దూరం చేశారు. ఆధునిక సామాజిక విప్లవ కారుడైన మహాత్మా పూలే విద్య ద్వారానే అణగారిన వర్గాలు చైతన్యవంతం అవుతాయని భావించి, ఆయన చేసే సామాజిక కార్యక్రమాలలో, ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ సంస్థ కార్యక్రమాలలో విద్యకు అత్యంత ప్రాధాన్యత నివ్వడం జరిగింది. శూద్ర – అతి శూద్రులకు, విద్యతో పాటు, బాలికా విద్య అనేది మహిళలు చైతన్య వంతులు అవుతారని భావించారు. బాలికా విద్య కోసం ఉపాధ్యాయులుగా ఏ మహిళలు ఆనాటి సమాజంలో ముందుకు రాగలిగిన పరిస్థితి లేదు. జ్యోతీరావ్ ఫులే తన భార్య సావిత్రిబాయి పూలేకి మొదటగా ఆయన విద్యను నేర్పి, ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారు. బాలుర విద్యాలయాలతో పాటు బాలికా విద్యాలయాన్ని కూడా స్థాపించారు. బాలికలను స్కూలుకు రప్పించడం కోసం ఇంటింటికి తిరిగి తల్లి తండ్రులకు నచ్చ చెప్పి ఒప్పించి బాలికలకు విద్య నేర్పించింది. ఈ కృషిలో మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫతిమా షేక్ సావిత్రి బాయ్ పూలేకుఎంతో సహకరించినట్లు ఇటీవల చరిత్ర ఆధారాల వల్ల తెలుస్తుంది. పాఠశాలకు వెళ్ళే దారిలో సనాతన బ్రాహ్మణులు – మనువాద పురుషులు సావిత్రీ బాయిని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టేవారు. సూటి పోటి మాటలతో హింసించే వారు. వాటిని ఏమీ పట్టించుకోకుండా సావిత్రీ బాయి పూలే అవమానాలు భరిస్తూ బాలికలు, మహిళలకు విద్య నేర్పించింది. సావిత్రీ బాయి పూలేని ఆధిపత్య అగ్ర వర్ణ మహిళల ద్వారా హింసించడం మొదలు పెట్టారు. అవి ఏమి పట్టించుకోకుండా అనగారిన దళిత బహుజన వర్గాలకు మహిళలకు చదువు నేర్పించారు. ఎన్ని ఇబ్బందులు అవమానాలకు గురిచేసిన లొంగడం లేదని ఆమె పైన ఆ మహిళలు పేడ నీళ్ళతో కళ్ళాపి చల్లేవారు. అయినా ఆమె వారిని లెక్క చేయకుండా దృఢ దీక్షతో స్కూలుకు వెళ్లి చదువు నేర్పించేది. ఇన్ని ఇబ్బందులు పడినా బాలికలకు శ్రద్ధగా చదువు చెప్పేది సావిత్రీ బాయి పూలే.. అలాటి చదువుల తల్లి కృషి ఫలితంగానే నేడు బాలికలు బాలురతో సమానంగా విద్యలో రాణిస్తున్నారు. తన పట్ల ఎంతో అమానవీయంగా ప్రవర్తించినప్పటికీ బాధితులయిన, నిస్సహాయ బ్రాహ్మణ మహిళల పట్ల సావిత్రీ బాయి పూలే తల్లి ప్రేమను కనపరచేది.పూలే దంపతులు అనాథ మరియు వితంతువులకు తమ ఆశ్రమంలో చోటు కల్పించే వారు. ఈ సమాజం చేత మోసగింప బడి గర్భవతులుగా అక్కడకు వచ్చిన మహిళలకు సావిత్రీ బాయి పూలే పురుడు పోసేది. ఒక సారి మోసగించబడిన ఒక బ్రాహ్మణ స్త్రీ గర్భవతి అయి సావిత్రీ బాయి సహాయం కోసం వచ్చింది. ఆమెను ఆదరించి ఆ తర్వాత ఆమెకు పురుడు పోయగా మగ బిడ్డని ప్రసవించింది. బ్రాహ్మణ స్త్రీ తన బిడ్డను పెంచుకోలేనని తన ఆసక్తితను వ్యక్తం చేయగా ఆ బిడ్డను సావిత్రీ బాయి భర్తతో సంప్రదించి తన బిడ్డగా పెంచుకున్నది. ఆ బిడ్డ పేరు యశ్వంత్, ఆ ఒక్క బిడ్డ మాత్రమే వారి సంతానం, ఇంకా స్వంత పిల్లలు వద్దని ఆ దంపతులు నిర్ణయం తీసుకున్నారు. తన మీద కళ్ళాపి చల్లిన బ్రాహ్మణుల కుటుంబపు నిస్సహాయు రాలైన యువతికి సాయం చేయడమే కాకుండా, ఆ బిడ్డనే పెంచి పెద్ద చేసి డాక్టరుని చేసి ప్రజలకు సేవ చేసేలా చేసిన త్యాగమూర్తులు సావిత్రీ బాయి పూలే దంపతుల గొప్పతనానికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం, అలాంటి చదువుల తల్లి సావిత్రి బాయి జయంతి కార్యక్రమమును మహాదేవపూర్ మండల కేంద్రములో కూరగాయల మార్కెట్ యార్డ్ దగ్గర ఉన్న మహాత్మా పూలే విగ్రహం దగ్గర జయంతి వేడుకను నిర్వహించుకుంటున్నామన్నారు.

### మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన సావిత్రిభాయి పూలే

**విశ్వంభర, చింతపల్లి:** బ్రహ్మణీయ భావజాలాన్ని ధిక్కరించిన క్రాంతికారి సావిత్రిభాయి పూలే అని, మహిళల చదువు, అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిభాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం(బీఆర్ఎస్వీ) చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి అన్నారు. సావిత్రిభాయి పూలే 194వ జయంతిని భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం వింజమూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను బోధిస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువలతో ఘనంగా సన్మానించారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా పేరు పొంది 19వ శతాబ్దపు ఆనాటి అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ బానిస సంకెళ్లను తెంచి సమాజంలో మహిళలకు, వితంతువులకు, బాలికలకు, అణగారిన వర్గాలకు విద్య, గౌరవాన్ని సాధించిన విదుషీమణి సావిత్రిబాయి అని అన్నారు. సావిత్రిబాయి జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళోద్ధరణకు సావిత్రిబాయి చేసిన సేవలు అనన్యం అసామాన్యం. సావిత్రిబాయిని భారతీయ మొదటి తరం స్త్రీవాదిగా వర్ణిస్తారన్నారు. సావిత్రీబాయి















## డీసీసీబీ బ్యాంక్ పాలకవర్గ సమావేశం



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన డీసీసీబీ బ్యాంక్ పాలకవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై, టర్నోవర్స్, బ్యాంక్ పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ మరియు నాబార్డ్ సర్కులర్ల అమలుపై, రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఛైర్మన్, డైరెక్టర్లు సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి ఛైర్మన్ మార్నెంగ్ రవీందర్రావు డీసీసీబీ బ్యాంక్ నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, వైస్ ఛైర్మన్ వేంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లు రమేష్, రంజిత్, హరి ప్రసాద్, రమేష్, ఉపేందర్ రెడ్డి, రాజశ్వర్ రెడ్డి, మురలీధర్ రావు, గోపాల్ రావు, యాదగిరి రెడ్డి, నర్సింగ రావు, శ్రీనివాస్ రెడ్డి, రవిరాజు, టీజీ క్యాబ్ డీజీఎం శ్రీనివాస రావు, డీసీసీబీ డీజీఎం అశోక్, ఏజిఎం రాజు, మేనేజర్ నిహారిక పాల్గొన్నారు.

## పదేళ్లలో బలహీన వర్గాల గురించి ఎందుకు మాట్లాడలేదు: పొన్నం



**విశ్వంభర, హైదరాబాద్:** గాంధీ భవన్ లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఫిషర్మెన్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ లతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బీసీ ల ఊసెత్తని వారు రాజ్యాంగ బద్ధంగా బలహీన వర్గాలకు అవకాశం ఉండి న్యాయం చేయని వారు సంస్థాగతంగా న్యాయం చేయని వారు ఈరోజు దయ్యాలు వేదాలు వల్లిస్తున్న సోదరి కవిత కి అభినందనలు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి అలియాస్ భారతీయ రాష్ట్ర సమితి మీ పార్టీ అధ్యక్ష, కార్యనిర్వహక అధ్యక్ష, ప్రతిపక్ష నేత పదవి ఒకటి ఉంచుకొని మిగిలినవి బలహీన వర్గాలకు ఇవ్వండని. అధికారంలో ఉన్నప్పుడు బలహీన వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదు నేను హక్కుదారు అని చెప్పిన ఈటెల రాజేందర్ ను బయటకు పంపించారని పొన్నం అన్నారు. 2004-14 మధ్య పిల్లల మెస్ ఛార్జీలు గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లించే వాళ్ళం మీరు బకాయిలు చేసి పోయారన్నారు. మీరు పిల్లలకూ నాణ్యమైన ఆహారం అందించలేదు. మేము మెస్ చార్జీలు పెంచాం. మా ముఖ్యమంత్రి ఒక వర్గం అయితే పార్టీ అధ్యక్షుడు మరో వర్గం. మీ పార్టీలో స్వేచ్ఛా ఉందా..అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. మీ నాయకత్వంలో పోరాటం జరుగుతుంది. ఈరోజు ఇందిరాపార్కు సభ లో జనం లేక పాటలు పాడే ఆయన చప్పట్ల కొట్టుర్ర అని బతిమిలాడుతున్నాడు. ఈరోజు మీకు బీసీ లు జ్ఞాపకం వచ్చారు అంటే బీసీ ల శక్తి మీకు తెల్సింది. మీరు సమగ్ర సర్వే చేశారు. రిపోర్టు బయటపెట్టి న్యాయం చేసి ఉంటే బీసీ లు గుర్తించేవారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్లు తగ్గించింది మీరు కాదా.. ఆనాడు కవిత గొంతు ఎక్కడికి పోయింది. జయశంకర్, దేశిని చిన్న మల్లయ్య, శ్రీకాంత్ చారి తల్లిని అవమాణించినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదని మంత్రి పొన్నం అన్నారు. మీ ప్రభుత్వం తరుపున బలహీన వర్గాల కోసం ఏమైనా చేశారా. మేము కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం.. ప్రతి కార్పొరేషన్ కు 50 కోట్లు కేటాయించాం.. బీసీ ల కోసం ప్రత్యేక పథకాలు తీసుకొస్తున్నాం.. ప్రజా భవన్ కు జ్యోతి బాపులె భవన్ గా మర్చుకున్నాం.. సావిత్రి భాయ్ పులే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకున్నాం, బలహీన వర్గాలకు న్యాయం జరిగింది అంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు వల్లే.. 10 సంవత్సరాలుగా బలహీన వర్గాలకు ఏం చేశారు. కుల సర్వే జరుగుతుంది. పబ్లిక్ డొమైన్ లో పెట్టి నిపుణులతో చర్చిస్తాం. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ గా బీసీ ల హామీలు అన్ని అమలు చేస్తాం.. రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం చేయడం అవసరమైతే షెడ్యూల్ మార్చి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు. కాంగ్రెస్ కుల గణన చేస్తుంది. మెస్ చార్జీలు పెంచింది యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్లో కడుతుంది బలహీన వర్గాలకు అనేక కార్యక్రమాలు చేపట్టింది. బీఆర్ఎస్ కి పుట్టగతులు ఉండవని బయం పట్టుకుంది. ఏదో ఒక నినాదం తో బతుకమ్మ, జాగృతి ఏదో ఒక ఎజెండా పట్టుకొని మార్కెట్ లో ఉండడం తప్ప 10 ఏళ్లలో బలహీన వర్గాల గురించి ఎందుకు మాట్లాడలేదని ఎద్దేవ చేశారు. ఆ పార్టీ లో బీసీ లు గొంతు ఎంత్తే ధైర్యం ఉందా... మా పార్టీలో బీసీ ల గురించి గొంతెత్తితాం సంస్థాగత పదవులకు భాగస్వామ్యం చేసి రాజకీయ పదవులకు అవకాశాలనివ్వండి, బలహీన వర్గాల శాఖ మంత్రిగా ఇక్కడ కూర్చున్న కాంగ్రెస్ మేనిఫెస్టో బలహీన వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీ విధానం మమ్మల్ని నడిపిస్తుంది. ఇష్టాయిష్టాలతో సంబంధం లేదు మన పార్టీ ఎజెండా ముఖ్యం అని ముఖ్యమంత్రి చెప్తుంటారు. మా నాయకుడు రాహుల్ గాంధీ 50 శాతం రిజర్వేషన్లను మించి అయినా సరే న్యాయం చేస్తామని చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు







**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాచలంలో ఉన్న అంబేద్కర్ సెంటర్ నందు మహాజన మహిళా సమైక్య, మాదిగ మహిళ సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో మదర్ ఆఫ్ ది నేషన్,చదువుల తల్లి సావిత్రిబాయి 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సాంఘిక సామాజిక విప్లవ కారిని సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నేత డాక్టర్ భాను ప్రసాద్, బహుజన నేత అంబేద్కర్ వాది ఈటె రాజేశ్వరరావులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మదర్ ఆఫ్ ది నేషన్, భారత జాతి మాత అని,భారత దేశంలో స్వదేశీ ఉద్యమ ప్రారంభకురాలని,దేశంలో తొలిసారిగా మహిళలకు పాఠశాలలు ప్రారంభించి చదువు చెప్పిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. వితంతు బ్రాహ్మణ గర్భవతి మహిళలకు ఆశ్రయమేర్పరచి పురుడుపోసి, ఓ వితంతువుకు పుట్టిన కొడుకునే స్వంత కొడుకుగా సాదుకున్న మాతృమూర్తి అని, బాల్య వివాహం, పరువు హత్యలను ఎదురించి కులాంతర వివాహాలు, వితంతు పునర్వివాహాలు నిర్వహించిన మార్గదర్శి అని కొనియాడారు. భర్త మహాత్మ జ్యోతిబా పూలే మరణానంతరం దేశంలో తొలిసారిగా ఒక మహిళగా భర్త చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి భర్త ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన ఆదర్శవాది అని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే. సావిత్రిబాయి పూలే దంపతుల జీవితం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కొవ్వద కుమారి, కొప్పుల నాగమణి, మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ, తిప్పనపల్లి సమత మాదిగ, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి మాదిగ, మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ,కోట ప్రభాకర్ మాదిగ,బొక్క రాంబాబు మాదిగ, దేవంగి రామచంద్రం మాదిగ, మండల అధ్యక్షుడు బొక్క వీరేష్ మాదిగ, కారుమంచి సతీష్ మాదిగ, తిప్పనపల్లి సతీష్ మాదిగ,మెట్టెల లక్ష్మణ్ మాదిగ, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురిజాల వెంకటేశ్వర్లు మాదిగ, ఇసంపల్లి ముత్యం మాదిగ, మర్యం చిట్టిబాబు, అలవాల తిరుపతి, బహుజన సంఘం నాయకులు ఏవి రావు, తదితరులు పాల్గొన్నారు.

**ఆర్కేపురం డివిజన్ లో..**

**విశ్వంభర, ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలో సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అల్కా పురి కాలనీ, ఎన్టీఆర్ నగర్ చౌరస్తా, టిఎన్ఆర్ చౌరస్తాలో దెప భాస్కర్ రెడ్డి యువసేన అధ్యక్షుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు లక్ష్మీ, ఖిల్లా మైసమ్మ దేవాలయ డైరెక్టర్ శ్రీశైలం, సందీప్, ఎల్లన్న, తలారి రమేష్, కిరణ్ కుమార్, శ్రీనాథ్ గుప్త, సూరి, రఘు, హరి బాబూ, కమల్ రెడ్డి, అంజన్ రావ్, శ్రవణ్, పగిళ్ల భూపాల్ రెడ్డి, శ్రీధర్, సంతోష, ఐతగోని శివ, అశోక్, శ్వేత, సంతోష్, డాల్లీ, శ్రీనాథ్, మమత, సాయి, కిట్టు, జహంగీర్, రాజు, వినయ్, నరేష్, విష్ణు రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**

**విశ్వంభర, ఆమనగల్లు:** మహిళాభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి, వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన మహోన్నత మూర్తి సావిత్రిబాయి పూలే అని పత్య నాయక్ అన్నారు. శుక్రవారం ఆమనగల్ పట్టణంలో చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్, ఎనుముల రమేష్, చంద్రు నాయక్, మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, వస్పుల రంజిత్, జగన్, లంగం యాదయ్య, పరికుప్పల గణేష్, మహేష్ నేత, బయ్య దేవేందర్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**విశ్వంభర , ఎల్బీనగర్:** సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని హయత్ నగర్ సర్కిల్ కార్యాలయం లో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి బలరాం రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ దినేష్ సింగ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎం విక్రమ్, సూపరింటెండెంట్ శ్రీ సుధాకర్, సూపరింటెండెంట్ పవిత్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం**

**విశ్వంభర, కూకట్ పల్లి:** చదువులతల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో హర్షదాయక మని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ అన్నారు. కూకట్ పల్లి శంశీగూడ లోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు శాలువతో సన్మానం చేసి, సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ ఆర్ కృష్ణయ్య ఎంతో కాలంగా సావిత్రిబాయి పూలే జన్మదినం రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, ప్రతి సంవత్సరం అనేక చోట్ల కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుంది. నూతన ప్రభుత్వం సావిత్రి భాయ్ పూలే విద్యారంగానికి చేసిన కృషిని, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజంలో మహిళా విద్య కొరకు అనేక ఛీత్కారాలను ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో మహిళాభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలియ జేశారు. అదేవిధంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ ఇది నిజంగా మహిళాభ్యున్నతి కోసం కృషిచేసిన వారికి గుర్తింపు నివ్వడమే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి, నిమ్మ గళ్ళ అర్జున్, శ్రీనివాస్ చారి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..




**విశ్వంభర, హైదరాబాద్ :** భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సావిత్రి భాయి పూలే 194 వ జయంతి రోదమేస్త్రీ కాలనీ, కుత్బుల్లాపూర్ లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మేకపోతుల నరేందర్ గౌడ్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కుత్బుల్లపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పక్షనేత చీఫ్ రాహుల్ గాంధీ బీసీ ల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నారని బీసీ అభివృద్దే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ముఖ్యమని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళ,బీసీ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి పూలే దంపతుల అని వారి సేవలను కొనియాడారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**విశ్వంభర, నారాయణగూడ:** సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు పోరండ్ల శారద ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజమహల్లా నారాయణగూడ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి , మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతుల ,ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటక రూప , గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు , ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు నేత , ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగయ్య , ఎబిపిఎస్ కోశాధికారి కొక్కుల దేవేందర్ , ఏబీపీఎస్ మాజీ యువజన అధ్యక్షులు గుండేటి శ్రీధర్, ఎస్ఎస్ జయరాజు హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా స్త్రీ విద్యపై మొట్టమొదటిసారి గళమెత్తిన ఉద్యమకారిణి అని, మహిళల విద్య కోసం ఎంతోగానో శ్రమించిన దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని వక్తలు పేర్కొన్నారు. తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని పవన్ గుర్తు చేశారు. కులమత భేదాలకు అతీతంగా సమాజం కోసం పరితపించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ఘననివాళి అర్పిస్తున్నానమని పద్మశాలి సంఘం నాయకులు , మహిళలు తెలిపారు. వీరితో పాటు బసాని పద్మ, బండారి లక్ష్మి, ఆడెపు శాంతి, పులిపాటి సుకన్య, కడవేరు అర్చన, ఒగ్గు చంద్రకళ, పేరాల సుజాత, బొట్ల గీత, కూరపాటి కరుణ , చిన్న కోట్ల స్వప్న, నోముల రేఖ , వర్కాల రజిని, కర్నాటి మాధవి, పెర్గుడా అరుణ శ్రీ , అల్లేపు శోభ, చిలుకూరి మాధవి, అర్షణపల్లి చంద్రకళ తదితర మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో మెరిసిన ఇందు ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని



**విశ్వంభర, హైదరాబాద్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పంజాబ్ లోని లుధియానాలో డిసెంబర్ నెల 11నుంచి17 వరకు జరిగిన 68వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ కరాటే గర్ల్స్ అండర్-14 లో తెలంగాణ రాష్ట్రం నుంచి బండ్లగూడలోని ఇందు ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని కె. ప్రహాసిని సూర్య తేజ ఎంపికై జాతీయ స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో తెలంగాణకు సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రహాసిని సూర్యతేజను స్కూల్ ఎండి అరుణ రెడ్డి, ప్రిన్సిపల్ మోహన్ ప్రకాష్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ శ్రీకళ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణకు మెడల్ తేవడం గర్వంగా ఉందని, 67 సంవత్సరాల నుంచి స్కూల్ గేమ్స్ స్థాయిలో ఇప్పటివరకు ఇలాంటి తెలంగాణకు పతకాలు రాకపోవగా, 68వ జాతీయస్థాయి కరాటేలో మా పాఠశాల నుంచి విద్యార్థి పతాకం సాధించడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కోచ్ ప్రవీణ్ మాట్లాడుతూ నిరంతర కఠోర శ్రమ ద్వారానే ప్రహాసినికి సిల్వర్ సాధించడంలో దోహద పడిందని తెలిపారు. భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను విద్యార్థిని అందుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులు తేజొరమ,వరప్రసాద్ కూడా హాజరై పాఠశాల యజమాన్యానికి,కోచ్ కు ధన్యవాదాలు తెలిపారు. మా అమ్మాయి జాతీయస్థాయిలో పతాకం సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు.

## ఎమ్మెల్యే మర్రి స్మాన్క్ క్యాలెండర్ ఆవిష్కరణ




**విశ్వంభర, మల్కాజ్ గిరి :** మల్కాజ్గిరి స్మాన్క్ వారు ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేశారు. స్మాన్క్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ తులసి కృష్ణ, మారెడ్డి రాజశేకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో భాగంగా చైర్మన్ బెల్లం మాధవి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమక్షంలో ఉత్తమ జర్నలిస్ట్ కొత్త కల్పనను ఎమ్మెల్సీ బండ ప్రకాష్ చేతుల మీదుగా పురస్కారం అందజేశారు.

**– విశ్వంభర, హైదరాబాద్**

## పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కుడా చైర్మన్



**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ సుబేదారి లోని పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని శుక్రవారం వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే కార్యాలయం తోపాటు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. క్యాంప్ కార్యాలయాన్ని హెరిటేజ్ భవనంగా 'కుడా' ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసే దిశగా భవనాన్ని మరమ్మత్తు పనులు చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి గల అవకాశాలను గురించి అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**విశ్వంభర, షాద్ నగర్:** షాద్ నగర్ పట్టణంలోని శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు. మండలం రోజులపాటు అత్యంత కఠిన దీక్షతో, అయ్యప్ప మాలలు ధరించి, ప్రతి నిత్యం అయ్యప్ప స్వామి పూజలు గావించి, శ్రద్ధా శక్తులతో అయ్యప్ప స్వామిని సేవించి, అనుక్షణం అయ్యప్ప స్వామిని మనస్సులో తలుచుకునే అయ్యప్ప స్వాములకు ఒక్కరోజైనా అన్నప్రసాద వితరణ గావించే అదృష్టం తనకు దక్కిందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ గావించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు రేటికల్ నందిశ్వర్, వెంకట్రాంరెడ్డి, జూపల్లి కౌశల్య శంకర్, ఈశ్వర్ రాజు, కానుగ అనంతయ్య, సుదీర్, మానస యాదగిరి, వావిలాల సుజీవన్, పిల్లి శేఖర్, అడ్డు ఎజాజ్, మాజీ జడ్పటీసీ తనయుడు రామక్రిష్ణ, కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నర్సిమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవిందర్ రెడ్డి, జంగిలి కుమార్ పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వాలు గుర్తిస్తాయి

**– ప్రముఖ సినీ హీరో జైహింద్ గౌడ్**



**విశ్వంభర, ఎల్బీనగర్:** బీసీ కులాలన్నీ ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వాలు గుర్తిస్తాయని, బీసీలకు రావలసిన రాజకీయవాట పిలిచి ఇస్తాయని ప్రముఖ సినీ హీరో జైహింద్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ లో నూతనంగా బ్యాక్ వర్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ (వెనుకబడిన కులాల సమాఖ్య) రాష్ట్ర కార్యాలయాన్ని బీ సీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నా రాములు ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక జేఏసీ ఛైర్మన్ కోళ్ల జనార్ధన్ గౌడ్, బీ సీ ఎఫ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, నాయకులు వెంకటయ్య, ఎండి రఫీ, లింగస్వామి, సంగమేశ్వరరావు, లలితా బాయ్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, అచ్చమ్మ కురుమూర్తి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజి క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని వినతి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని సంబంధిత అధికారులకు సీపీఎం రామన్నపేట పట్టణ కమిటీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామన్నపేట మండల కమిటీ కార్యవర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ.. రామన్నపేట మెయిన్ రోడ్డుకు ఉన్న ప్రభుత్వ స్థలంలో గతంలో నేతాజీ క్లబ్ నిర్వహించారు. ఆ తర్వాత 1994లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్వహించారు. నేడు ఈ స్థలం నిరుపయోగంగా మారింది. ఈ విలువైన స్థలాన్ని కొంతమంది అన్యాక్రాంతం చేయటానికి ప్రయత్నిస్తున్నారు. కావున వెంటనే ఈ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కంప్లెక్ నిర్మాణం చేయాలనీ వారు మండల తహసిల్దార్, ఎంపీడీఓ, గ్రామపంచాయతీ కార్యాలయాలకు వినతిపత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, అమూద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, బొల్ల వెంకన్న, అప్పం సంతోష్, కుందూరు వెంకటేశ్వర్లు, నకిరేకంటి సురేష్, తరిగొప్పుల వెంకటరెడ్డి, వేముల మల్లేష్ పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం

**– గ్రేటర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు**



**విశ్వంభర, నారాయణగూడ:** సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు పోరండ్ల శారద ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజమహల్లా నారాయణగూడ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సావిత్రిబాయి పూలే జయంతి రోజున నిరుపేద విద్యార్థులకు అండగా నిలబడుతూ , పలువురికి ఆదర్శం గా నిలుస్తున్న కత్తుల సుదర్శన్ రావు ను పలువురు సంఘ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి , గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు నేత, మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతుల, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, పుట్ట పాండురంగయ్య, కొక్కుల దేవేందర్, గుండేటి శ్రీధర్, ఎస్ఎస్ జయరాజు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన శ్రీనివాస హెూమ్స్ కమ్యూనిటీ



**విశ్వంభర, మల్కాజ్ గిరి :** శ్రీనివాస హెూమ్స్ కమ్యూనిటీ సఫీ నగర్ కు చెందిన పలువురు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే ను ఆయన నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ నావిగేటర్స్ ఫౌండర్ మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఫణేంద్ర జెల, రమేష్ బాబు, తులసి కృష్ణ, ఆనంద్, దిలీప్, ఫయాజ్, బాషా, శ్రీనివాస్ చారి, సలీమ్, శ్రీహరి, జయప్రకాష్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయం

## జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి

**విశ్వంభర, మహబూబాబాద్:** మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయమని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహబూబాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ వై గాయత్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, ఆమె బాలికల చదువుకోరకు తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే వద్ద చదువు నేర్చుకుని బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి బాలికల చదువు నేర్పిన ఘన చరిత్ర ఉందని, సావిత్రిబాయి మహిళలు పూలే స్పూర్తిని తీసుకోవాలని ఆయన సూచించారు. బాలికల చదువు ప్రాధాన్యతను వారి ఎదుగుదల, భవిష్యత్తు గురించి నేటి బాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది వంటిదని ఆయన అన్నారు. అనంతరం జీసీడీఓ, ఎస్ఓ, ట్రైనీ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ విజయ కుమారి, ఏసీజీ మందుల శ్రీరాములు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, పలువురు ట్రైనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి స్కూల్లో ఈరోజు సావిత్రిబాయి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ప్రిన్సిపల్ పురం భూపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రీతి రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, ఆమె ఎన్నో అసమానతలు ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగిందనీ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ యాజమాన్యం స్కూల్ అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

### ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**విశ్వంభర, ఆమనగల్లు:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ఈరోజు నీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించమైనది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఆమనగల్ మండల కేంద్రంలో స్థానిక మండల విద్యాధికారి పి పాండు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆమనగల్లు నందు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ వసంత



ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించడమైనది.

### బాలికా విద్య కోసం కృషి చేసిన యోధురాలు

### సావిత్రిబాయి పూలే

**విశ్వంభర, రామన్నపేట:** అసమానతలను ధిక్కరించి ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట దివిటి సావిత్రిబాయి పూలే అని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా అధ్యాపకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిగా అణగారిన వర్గాల ఆడపిల్లలకు చదువు నేర్పించి, చైతన్యం తీసుకొచ్చి, వెలుగులు నింపిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సావిత్రిబాయి కృషిని కొనియాడారు. తన మీద ఆధిపత్య వర్గాలు దాడి చేస్తున్న, చంపడానికి ప్రయత్నం చేసినా, చదువు చెప్పడం మానలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బుంగ సంజీవ, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కళాశాల మహిళా అధ్యాపకులు నిర్మల, కరుణ, నాగమణి, రాజేశ్వరి, ఉమారాణి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మండల నాయకులు భూక్య సంతోష్, ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి గంటేపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, గట్టు నరేష్, గొరిగే ధనలక్ష్మి పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

**విశ్వంభర, తంగళ్ళపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సావనపల్లి బాలయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళగా పుట్టి ఎన్నో విజయాలు సాధించి దేశంలో ప్రజలందరికీ ప్రత్యేక ఆదర్శంగా నిలిచారని ఇప్పటికీ ఆమె బాటలో నడుస్తున్నామని ఈ



సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కళాకారుల ఉపాధ్యక్షులు పశువుల దుర్గయ్య, సీనియర్ నాయకులు శంకర్, అక్కినపల్లి కృష్ణ, భగవాన్, మల్లారపు రవి, కుర్మ రాజయ్య, నలువాల చందర్, మునిగే సురేష్, మల్యాల, ఎడ్ల అరుణ్, గజ్జల శశి, చిట్యాల హరీష్, సంగు పట్టి నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

### సావిత్రి భాయి పూలే జయంతి

**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** సావిత్రి భాయి పూలే 194 వ జయంతి కార్యక్రమాన్ని మేకపోతుల నరేందర్ గౌడ్ ఘనంగా నిర్వహించారు. అతనితోపాటు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కుత్బుల్లపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పక్షనేత చీఫ్ రాహుల్ గాంధీ బీసీ ల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నారని బీసీ అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ముఖ్యమని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళ,బీసీ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి పూలే దంపతుల అని వారిసేవలను కొనియడారు. 194వ జయంతి కార్యక్రమం ను పురస్కరించుకుని సావిత్రి భాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటిచడం హర్షణీయం అని నరేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమనిర్వాహకులు, తెలంగాణ బీసీ యువజన సంఘం మేడ్చల్ అధ్యక్షులు పులియ గారి అంబాదాస్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు పులయగారి సరితా ముదిరాజ్, కొండపల్లి రజిత పటేల్ తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, ధనలక్ష్మి తెలంగాణ బీసీ మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు, ఉట్ల అశ్విని, కుమారి, సామల వెంకటేష్ మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎస్. కె, అన్వర్ బాషా దూదేకుల, సత్యం, చాపర్తి కుమార్ గాడ్గే, కాంగ్రెస్ నేతలు జేమ్స్, శ్రవణ్, అమీర్ లు, గిరగాని భిక్షపతి గౌడ్, ఎర్ర శ్రీహరి గౌడ్ పలువురు నేతలు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు.







## త్వరలోనే నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం ద్వారా ఇప్పటి వరకు కడ్తాల మండల కేంద్రంలో సేవలందించిన సహకార సొసైటీ త్వరలోనే కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ డీసీసీబీ ద్వారా గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర స్టేట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని నివేదిక అందజేసినట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి డీసీసీబీ, డీసీఓ అధికారుల పిలుపుమేరకు గంప వెంకటేష్ గుప్తా ఆమనగల్లు ప్రాథమిక సహకార సిబ్బంది లతో కలిసి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావాల్సినంత త్వరగా కడ్తాలలో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పీఏసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖర్, తలకొండపల్లి మండల పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ రవి, డైరెక్టర్లు వెంకట్ రామ్ రెడ్డి, డాక్టర్ శ్రీను, సీఈవో దేవేందర్, పీఏసీఎస్ సిబ్బంది పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి ముద్దసాని నర్సింహారెడ్డి

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో ప్రజల మనిషిగా గుర్తింపు పొంది, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేసిన మహా వ్యక్తి ముద్దసాని నరసింహారెడ్డి అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రామన్నపేట మండలానికి చెందిన మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రజా సేవకుడిగా, సర్పంచ్ గా తన చిన్నతనం నుండి నేటి వరకు ఎవరు ఏ పని చెప్పినా చేసి ప్రతి కుటుంబంలో ఏ సమస్య వచ్చినా ఆయన ప్రజల మనిషిగా ఉండి సేవలందించి సహాయం చేసిన మహా వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రవాణా శాఖ జిల్లా అధికారి యాస సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్, అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఛైర్మన్ బుద్ధసాని లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దసాని చందు రెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్సర్ సతీష్ గౌడ్, జక్కుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, రైతు సంఘం నాయకులు జక్క రాఘవరెడ్డి, సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ వెలిసోజు విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

## కమలాకర్ జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** నియోజకవర్గం 125వ డివిజన్ గాజుల రామారం హెచ్ఏఎల్ కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కమలాకర్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అడ్వకేట్ కమలాకర్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన కాడమోని రాములమ్మ రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి, తన వంతుగా 3 వేలు అదే విధంగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి తరుపున 3 వేలు మరియు శతబ్ది టౌన్ షిప్ ఛైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి తరుపున 4 వేల రూపాయలు మొత్తం 10 వేల రూపాయలను కుమారుడు సత్తయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్, రమేష్, సత్తయ్య బిక్షపతి లక్ష్మయ్య కడమోని బాలరాజ్ గుంటి గణేష్, అంబటి శ్రీను, కడమోని యాదయ్య, గుంటి రమేష్ కడమోని రవి, కడమోని యాదయ్య, ఆంజనేయులు, గ్రామస్తులు తుమ్మల మల్లేష్, రాజమోని శ్రీను పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావుని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. **- విశ్వంభర, హైదరాబాద్**


## మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

**- పత్యా నాయక్**




**విశ్వంభర, ఆమనగల్లు:** గత మున్సిపాలిటీ ఎలక్షన్ లో భాగంగా ఇండ్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీమ్ లో భాగంగా 2000 ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ఆమనగల్లు మున్సిపాలిటీలో గెలిచిన పాలకవర్గం ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది కానీ బీజేపీ మున్సిపల్ పాలకవర్గం చివరి దశకు చేరుకున్న ఇప్పటి వరకు పేదలకు ఎవ్వరికి ఇండ్లు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు డా. పత్యా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆమనగల్ ప్రజల పక్షాన శుక్రవారం ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్, ఎనుమల్ల రమేష్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, వస్పుల రంజిత్, యాదయ్య, వరికుప్పల గణేష్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి. **- విశ్వంభర, కూకట్ పల్లి**

## ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు

**విశ్వంభర, తంగళ్ళపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో తంగళ్ళపల్లి ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అమిత్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్లకు చెందిన కొందరు బీజేపీ నాయకులు మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసి మా ముస్లింల మనోభావాలు దెబ్బ తినే విధంగా గ్రూపులలో పోస్టు చేస్తూ మైనార్టీలను కించపరిచే విధంగా వ్యవహరించారని దయచేసి మా మనోభావాలు కాపాడాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మోహన్ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి కాసిం, ఎండి హైదర్, ఎండి గౌస్,



ఉద్దీన్ మౌలానా, షేక్ అక్రమ్, రాజా, ఎమ్ డి ఖాలీద్, హిమం, సలీం, జానీ, రఫిక్, ఎండి సలీం, అన్ని గ్రామాల అధ్యక్షులు ఉన్నారు.

## బీసీ మహాసభకు తరలిన సంస్థాన్ నాయకులు

**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన బీసీ మహాసభకు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం నుండి బీసీ సంఘాల నాయకులు తరలివెళ్లారు. వెళ్ళిన వారిలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ భిక్షం, నాయకులు సూరపల్లి వెంకటేశం, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, చిలువేరు ముత్యాలు, సికిలమెట్ల ప్రభాకర్, ఏదుల తిరుమలేష్,



కొప్పు రామకృష్ణ, చిలువేరు శ్రీశైలం, చిలువేరు సత్తయ్య తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది

**- ఎమ్మెల్యే మురళీ నాయక్**

**విశ్వంభర, ఇనుగుర్తి:** అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, లక్ష్మీపురం రైతులకు భూపట్టాలు వచ్చే లా కృషి చేస్తామని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ ప్రకటించారు. మండలంలోని లక్ష్మీపురం శివారు మంగలి తండా లో రక్షిత మంచినీటికి చెందిన బోరుకు ఎమ్మెల్యే మంజూరు చేసిన రూ. 2 లక్షల నూతన మోటర్ ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్ణకటి వెంకటరెడ్డి చిన్న ముప్పారం నుంచి లక్ష్మీపురం వరకు తారు రోడ్డు, విద్యుత్ పోల్స్, సర్వన్ తండ నుంచి దారి, భూపట్టాలు, పైప్ లైన్ తదితర గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి లక్ష్మీపురం నుంచి చిన్న ముప్పారం వరకు తారు రోడ్డు కోసం హామీ ఇచ్చారు. పెన్షన్లు, రేషన్ కార్డులు త్వరలో మంజూరు



చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, ఎస్సై రమేష్ బాబు, డీఈ రాజశేఖర్,ఎంపీఓ పద్మ జీపీ కార్యదర్శి నరేష్ నాయకులు బైరు అశోక్ గౌడ్, సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలాజీ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్ణ కంటి వెంకటరెడ్డి, మామిడి జనార్ధన్, కామినేని సురేష్, శివాజీ కొంతం శ్రీను వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదనాచారి శుభాకాంక్షలు

**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం నాయకులు శుక్రవారం తెలంగాణ తొలి శాసన మండలి ఛైర్మన్ సిరికొండ మధుసూదనా చారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కోసం సహకరిస్తానన్నారు. విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండపర్తి బాలబ్రహ్మాచారి, మండల అధ్యక్షుడు దాసోజు వెంకటేశ్వర్లు, చోల్లేటి



యాదగిరిచారి, కొండూరు వెంకటేశ్వర్లు, వజ్రాల వెంకటచారి, కొండోజు విజయ్ కుమార్, మహేశ్వరం నాగభూషణ, సంబోజు సురేష్, కూరెళ్ల జలంధర్ చారి, గుంటోజ్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలు

- సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి
- జిల్లాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**విశ్వంభర, సూర్యాపేట:** సావిత్రిబాయి పూలే త్యాగాలతోనే సమాజంలో మార్పు మొదలు అయిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో సావిత్రిబాయి పూలే జయంతి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న అణగారిన సమాజం కోసం, స్త్రీల హక్కుల కోసం విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం పోరాటం చేశారని వారి పోరాట ఫలిత మూలంగానే నేడు స్త్రీలు స్వేచ్ఛ సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ చదువుకోగలుగుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే మహాత్మా జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రిబాయి పూలే కృషి త్యాగం పోరాటం మూలంగానే నేడు మహిళలు విద్యను అభ్యసించే హక్కును పొందుతున్నారని తెలిపారు. నాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగం మూలంగానే నేడు ఆధునిక భారతదేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావుల చేత, విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నారని అన్నారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో, ఖండాలా తాలూకాలోని నయాగావ్ గ్రామంలో జనవరి 3 న 1831 లో సావిత్రిబాయి జన్మించింది.ఆనాటి సామాజిక కట్టుబాట్ల దృష్ట్యా తన తొమ్మిదవ యేటనే జ్యోతిరావు పూలేతో సావిత్రిబాయికి వివాహం జరిగిందని పూలే దంపతులకి వివాహమైన తదనంతరం సాంప్రదాయక జీవితంలో భాగంగా పిల్లలు కనాలని ఆలోచన లేకుండా సమాజంలో వెనుకబాటుకి గురవుతున్న పీడితులే తమ బిడ్డలుగా భావించి సొంత బిడ్డల్ని కూడా లేకుండా అణగారిన సమాజం కోసం, మహిళల అభ్యున్నతి కోసం సామాజిక రాజకీయ పోరాటాలు చేశారని అన్నారు. మహిళల సామాజిక రాజకీయ హక్కుల కోసం, మహిళల విద్య కోసం పూలే దంపతులు మనో సంకల్ప బద్ధులై మొట్టమొదటిసారిగా 1848 లో పూణేలో ఒక ఇంట్లో బాలికల పాఠశాలను ప్రారంభించారు. నిరక్షరాస్యులైన సావిత్రిబాయిని మహాత్మా జ్యోతిరావు పూలేనే స్వయంగా విద్యావంతురాలని చేసి తాము స్థాపించిన పాఠశాలకి ప్రధాన మహిళా విద్యావంతురాలని చేశాడు. వారి స్థాపించిన మొదటి పాఠశాలలో 9 మంది విద్యార్థులు చేరగా వారికి సావిత్రిబాయి పూలే ప్రధానోపాధ్యాయురాలు. వీరు స్థాపించిన మొదటి పాఠశాల ఆరు నెలలపాటు కొనసాగి మూతపడింది. కొన్ని నెలల తర్వాత మరొక భవనంలో మళ్లీ పాఠశాలని ప్రారంభించారు, అది నిర్వహిస్తున్నందుకుగాను నాటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా తీవ్రమైన వ్యతిరేకతని పూలే దంపతులు ఎదుర్కొన్నారని తెలిపారు.

### సమాజంలో మార్పు

ఉపాధ్యాయ వృత్తి తోనే సాధ్యం అవుతుందని మహాత్మా జ్యోతి బాపూలే తన భార్య ని టీచర్ గా మార్చారని తెలిపారు. ఆమెను స్ఫూర్తి గా తీసుకొని ఆమె అడుగుజాడల్లో మనమందరం నడుస్తూ సమాజం లో మార్పు తేవటానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బడికి రాని పిల్లలని గుర్తించి తల్లిదండ్రుల ద్వారా వారిని బడికి పంపిల చూడాలని, అలాగే జిల్లాలో అక్షరాస్యత పెంచాలని సూచించారు. విద్యార్థులను సోషల్ మీడియా కి, మొబైల్ ఫోనులకి దూరంగా ఉండేలా అవగాహన కల్పించి వారికి అర్థం అయ్యేలా పాఠాలు భోధించి వారిని జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదిగేలా చూడాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదని వారితోనే సమాజం మార్పు సాధ్యం అవుతుందని సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఈ ఓ అశోక్, సంక్షేమ శాఖ అధికారులు లత, అనసూర్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు పద్మారావు, శ్రీలత, సాయి గౌడ్, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు , మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇమాంపేట గురుకుల పాఠశాలలో..

విశ్వంభర, సూర్యాపేట: ఇమాంపేట గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మ మరియు మహిళా ఉపాధ్యాయురాళ్లను పేరెంట్స్ కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇమాంపేట గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు బాలెంల ధనమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బాలెంల ఉప్పలయ్య, గ్రామ పెద్దలు కుంచం అంజయ్య, ఉపాధ్యక్షుడు మామిడి స్టాలిన్, కార్యదర్శి నకిరేకంటి సైదులు, ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయ బృందం , పేరెంట్స్ కమిటీ బృందం పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితుడు**



**విశ్వంభర, మేడిపల్లి:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమళ్ళ గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన మదం మహేష్ (43) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఆరు నెలల క్రితం భార్య భర్తల మధ్య గొడవ జరిగి కోర్టులో మహేష్ భార్య గృహహింస మరియు మెయింటెనెన్స్ కొరకు కేసు వేసింది. కోర్టులో కేసు నడుస్తున్న క్రమంలో గ్రామంలోని యాదవ సంఘ పెద్ద మనుషులు పంచాయతీ కొరకు 50,000 సంఘానికి డిపాజిట్ చేసి పంచాయతీ నిర్వహించుకోవాలని, బెదిరింపులకు గురి చేస్తున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. యాదవ కులస్తులు నిర్వహించే ఎలాంటి కార్యక్రమాలకు నన్ను పిలవడం లేదని పోచమ్మ బోనాలు, మహాలక్ష్మి అమ్మవారి జాతర, పెద్దమ్మ బోనాలు, మారమ్మ తీర్థాలు, గ్రామంలో జరుగు ఎలాంటి కార్యక్రమాలకు పిలవకుండా నన్ను వెలివేశారని భార్య మదం రజిత తనపై పోలీస్ స్టేషన్లో మరియు కోర్టులో కేసులు పెట్టి, మాకు పుట్టిన కొడుకును కూతుర్ని వదిలి పుట్టింటికి వెళ్లిందని అయినప్పటికీ యాదవ సంఘం కుల పెద్దలు నా కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసి వేధిస్తున్నారని వాపోయాడు.


## నాటు సారా బెల్లం స్వాధీనం..

**విశ్వంభర, ఆమనగల్లు:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గుడుంబా, మత్తుపదార్థ, గంజాయి రహిత తెలంగాణ మార్చటంలో భాగంగా మత్తు పదార్థాలపై ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది విస్తృతమైన దాడులు నిర్వహించామని ఎక్సైజ్ సీఐ బద్రీనాథ్ చౌహన్ తెలిపారు. విధుల లో భాగంగా శుక్రవారం ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని కడ్తాల్ మండలంలో నిర్వహించిన విస్తృత దాడుల్లో మొత్తం 8 కేసులు నమోదు చేశామని అదేవిధంగా పల్లె చెలక తండ పరిధిలోని అటవీ ప్రాంతంలో 550 లీటర్ల నానబెట్టిన బెల్లం ఊట పానకం ధ్వంసం చేసి 3 కేసులు నమోదు చేసి. 40 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 22 లీటర్లు నాటు సారాయి స్వాధీనం చేసుకున్నామనీ తెలిపారు. ఈక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన పాత్లావత్ జ్యోతి భర్త జగన్, దీపావత్ పూరియా తండ్రి చంద్రు, దీపావత్ లక్యా తండ్రి ఘాంస్య, సబావత్ లక్ష్మి భర్త నార్య, సబావత్ నేజీ భర్త గోటియా తదితరులపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేశామని, చట్టానికి అతిక్రమించి నాటు సారా (గుడుంబా) అమ్మిన, కలిగి ఉన్న, మత్తు పదార్థాలు అమ్మితే నిల్వ ఉంచుకున్న చట్టరిత్య చర్యలు తీసుకుంటామని సీఐ బద్యనాథ్ చౌహన్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, స్వప్న, సిబ్బంది శంకర్, నర్సింహ, సురేష్ బాబు, బాబు, దశరథ్, బాలస్వామి పాల్గొన్నారు.

## చైతన్య సేద్యం 2025 డైరీ ఆవిష్కరణ

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వెలువడుతున్న చైతన్య సేద్యం రైతుల మాస పత్రిక 2025 డైరీని హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, టి సాగర్, చైతన్య సేద్యం మాస పత్రిక ఎడిటర్ ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపెల్లి మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు ఆవిష్కరించారు.

## ఉద్యోగులకు శుభాకాంక్షలు



కాంగార్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి ఆధ్వర్యంలో యూనియిన్ కార్యవర్గ సభ్యులు పెండింగ్ ప్రమోషన్ల విషయంలో 31 డిసెంబర్ 2024 న మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలసి చర్చించారు. 2 రోజులలో ఆర్డర్స్ రిలీజ్ చేయడానికి హామీ ఇవ్వగా, అర్హులైన వారికి ప్రమోషన్ ఆర్డర్స్ కి క్లియన్స్ ఇచ్చినందుకు, మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రమోషన్ ఆర్డర్స్ రిలీజ్ చేసిన చీఫ్ జనరల్ మేనేజర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు. **– విశ్వంభర, హైదరాబాద్**

# పోలీసు కుటుంబాలకు భరోసా పోలీసు భద్రత స్కీమ్



**విశ్వంభర, సూర్యాపేట:** పోలీసు సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత పథకం నిలుస్తున్నది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సూర్యాపేట ఆర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా నగదు చెక్కును రాములు కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎస్పీ తన కార్యాలయం నందు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసట ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమం నందు అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఓ మంజు భార్గవి ఉన్నారు.

**విశ్వంభర, సూర్యాపేట:** నూతన సంవత్సర సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో మిఠాయిలు పంచి జిల్లా పోలీసులకు, పోలీసు సిబ్బంది కుటుంబాలకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మట్టయ్య, నరసింహ చారి, ఏఓ మంజు భార్గవి, సీఐ లు వీరరాఘవులు, రాజశేఖర్, శ్రీను, రఘువీర్ రెడ్డి, రాము, రజిత రెడ్డి, రామకృష్ణారెడ్డి, చరమందరాజు, లక్ష్మీనారాయణ, నాగభూషణం, హరిబాబు, శివకుమార్, ఆర్ఐ నారాయణరాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సెక్షన్ సూపరింటెండెన్స్ శ్రీకాంత్, విజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్ర పురి సొసైటీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలి

- అవినీతి కమిటీ సభ్యత్వాలు రద్దు చేసి వారి ఆస్తులు జప్తు చేయాలి
- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్



**విశ్వంభర, హైదరాబాద్:** వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డ హైదరాబాద్, ఖాజాగూడ చిత్ర పురి కాలనీ సొసైటీ అవినీతి కమిటీ సభ్యత్వాలు రద్దు చేసి వారి ఆస్తులు జప్తు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. తెలుగు సినీ వర్కర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అక్రమాలు తెలుసుకొని శు క్రవారం చిత్ర పురి కాలనీ ని సందర్శించారు. కమిటీ నేతలు అక్రమంగా అమ్ముకున్న భూములను, ప్లాట్ లను డాక్టర్ దిడ్డి సుధాకర్ పరిశీలించి బాధితుల నుండి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సినీ కార్మికులు ఇళ్ళు, ప్లాట్ లు కోసం విడతల వారి డబ్బు చెల్లించిన తర్వాత వారికీ కేటాయించక మరొకరికి అక్రమంగా అమ్ముకోవడం దుర్మార్గమన్నారు. చిత్రపురి అవినీతి కమిటీకి సపోర్ట్ చేస్తున్న కో ఆపరేటివ్ అధికారులపై సస్పెండ్ చేసి, ఆఫిషల్ ఫైవ్ మెన్ కమిటీ కాకుండా అడ్ హాక్ కమిటీ ని ప్రభుత్వమే నియమించాలని, దీనితోపాటు చిత్ర పురి సొసైటీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని అయన డిమాండ్ చేశారు. అన్యాయానికి గురైన వందలాది సినీ కార్మికుల భాదితుల పోరాటానికి ఆమ్ ఆద్మీ పార్టీ అండగా ఉంటుందని, వారు చేస్తున్న పోరాటానికి మద్దతుగా జనవరి 6 న హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఆమ్ ఆద్మీ పార్టీ అఖిల పక్ష రౌండ్ టేబిల్ సమావేశం నిర్వహిస్తుందని డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత మద్దినేని రమేష్, ఆప్ యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, మహిళా విభాగం అధ్యక్షులు నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్ విభాగం అధ్యక్షులు లక్ష్య నాయుడు, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్లలో అగ్ని ప్రమాదం

**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని దూలపల్లి సమీపంలోని కెమికల్ గోదాంలో అగ్నిప్రమాదం జరిగింది. మంటలు ఎగిసిపడి నిలువ ఉంచిన కెమికల్ డ్రమ్ములు మంటలతో పేలిపోయి ప్రక్కన కంపెనీకి మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో 3 ఫైర్ ఇంజన్లు సంఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. గోదాం బయట ఉన్న ట్రాన్స్ పోర్ట్ వాహనం మంటలకు ఆహుతి అయింది. గోదాంలో నిలువ ఉంచిన మెథనాల్, బెంజీన్, పెరడిన్ రసాయనాలు మండడంతో దట్టమైన రసాయనాల పొగ లతో స్థానికంగా ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు. ఎలాంటి అనుమతులు లేని కెమికల్ గోదాంలు జీడిమెట్ల పారిశ్రామిక వాడలో అనేకమున్నాయి. కెమికల్ కంపెనీల్లో వాడిన వేస్ట్ కెమికల్స్ ను కంపెనీ యాజమాన్యాలు అనుమతులు లేకుండా ప్రమాద కారమైన రసాయనాలను నిలువ ఉంచడం సంబందిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తోనే ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫోన్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. కేసు నమోదు చేసుకున్న పెట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఏఐసీటీయూ జిల్లా ప్రథమ మహాసభలు

**విశ్వంభర, మహబూబాబాద్ జిల్లా:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల శివారు అమ్మినాపురంలో ఏఐసీటీయూ జిల్లా ప్రథమ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ చంద్రశేఖర్ హాజరయ్యారు. యూనియన్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మరిపెల్లి మొగిలి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికుల హక్కులను హరించి వేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక సంక్షేమ పథకాల అమల్లో జాప్యం చేస్తున్నాయని దుయ్యబట్టారు. దేశంలో ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 44 కార్మికుల హక్కులను హరించి వేస్తూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఏఐసీటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ ఆరోపించారు. అంతేకాకుండా పెట్టుబడిదారి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు కొమ్ముకాస్తూ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు సింగాతి సాంబయ్య, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య, ఏఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, యుఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి తిరుపతి, జిల్లా నాయకుడు వీరబాబు, ఎం.సందీప్, శివనాగుల శ్రీను, బానోతు లాలు, గుగులోత్ కిషన్, ఇరుపు ప్రియాంక, ఎ.స్వామి తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ డి.శోభనకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం




**విశ్వంభర, బషీర్ బాగ్:** మహిళల విద్యాభివృద్ధి, హక్కుల కోసం సమాజంలోని రుగ్మతులను రూపుమాపటానికి తన జీవితాన్ని దార పోసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ట్రిబ్యునల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు ఛైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి లోని సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ లోని గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ శాఖ ప్రొఫెసర్ డాక్టర్ అక్తేర్ అలీ మాట్లాడుతూ భారత తొలి ఉపాధ్యాయురాలు చదువుల తల్లి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలేనే అని వివరించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయన్ ముదిరాజ్ అధ్యక్షత వహిస్తూ రాష్ట్రం నుండి విద్యారంగంలో 36 సంవత్సరాలుగా నిర్విరామంగా విద్యారంగంలో అపార సేవలు అందిస్తున్న విద్యావేత్త సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి శోభన ను సావిత్రిబాయి పూలే ఎక్సెన్సీ అవార్డు 2025 కు ఎంపిక చేసామని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభనను జస్టిస్ వామన్ రావు మిగతా ప్రొఫెసర్లు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు ను ప్రశంసా పత్రం శాలువా జ్ఞాపిక పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభన ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి నాకు సహకరించిన ఉపాధ్యాయులు తోటి స్టాఫ్ అండ్ మేనేజ్మెంట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ, కళాశాల సెక్రటరీ ఈ రాజేందర్ కుమార్, ప్రొఫెసర్ వీణపాని, డాక్టర్ కే రాధిక, డాక్టర్ సారా నహీద్, డాక్టర్ సిహెచ్ ఉమాదేవి, డాక్టర్ సుబ్బారావు, ప్రొఫెసర్లు గీత, వనజ, డాక్టర్ శ్రీవాణి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బత్తుల హేమంత్ పాల్గొని ప్రసంగించారు.

## బీజేపీ మండల అధ్యక్ష పదవికి ఓటింగ్



**విశ్వంభర, ఆమనగల్లు:** బీజేపీ ఆమనగల్లు మండల అధ్యక్ష ఎన్నిక కొరకు శుక్రవారం భవానీ గార్డెన్ లో ఓటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ బీజేపీ ఉపాధ్యక్షులు సందు రమేష్ పాల్గొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ లో క్రియాశీలక సభ్యత్వం పొందిన వారు బీజేపీ మండల అధ్యక్ష ఎన్నిక కొరకు ఓటు వేశారు. అనంతరం స్థానిక బీజేపీ నాయకులు సందు రమేష్ ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ 18 బూత్ కమిటీ అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండే హరిప్రసాద్, కార్యక్రమంలో బీజేపీ కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరెటి నర్సింహా, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ కెకె, మల్లేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వగ్గు ప్రభాకర్, బీజేపీ మండల బీసీ మోర్చ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, మండల అధ్యక్షులు శ్రీను, పోలెపల్లి బూత్ అధ్యక్షులు కొడిగని శ్రీశైలం, సీనియర్ నాయకులు గండికోట జంగయ్య, అశోక్, రమేష్, తిరుపతి రెడ్డి, జగన్, బాల్ రాజ్, రాఘవేంద్రర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు



**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద రెవెన్యూ శాఖ పోలీస్ సిబ్బంది అక్రమ ఇసుక రవాణా పై తనిఖీలు జరిపారు. ఆ సమయంలో రెండు మొరం టాక్టర్లు మరియు ట్రిప్పర్ ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తూ ఉండడం తో పోలీసులు పట్టుకున్నారు. ఇట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసిన ఎస్ఐ అనిల్ కుమార్ తదుపరి చర్యల నిమిత్తం పట్టుకున్న వాహనాలను తహసిల్దార్ కు అప్పగిస్తామని చెప్పారు. ఆత్మ నగర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలించడానికి వినియోగిస్తున్న జేసీబీ ని పట్టుకుని యజమాని పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీట్ చేశారు. వాగుల నుండి అక్రమంగా ఇసుకను గుట్టల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకువచ్చే మొరం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## కేటీఆర్ కలిసిన వండర్ బేబీ ఉపాసన



**విశ్వంభర, నేరేడుచర్ల:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన వండర్ బేబీ ఉపాసన, ఆమె తల్లిదండ్రులు శుక్రవారం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రెండున్నర సంవత్సరాల బేబీ ఉపాసన తన అద్భుతమైన జ్ఞాపకశక్తి, ప్రతిభాపాటవాలతో నోట్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సూపర్ టాలెంటెడ్ వరల్డ్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటి అనేక ప్రతిష్టాత్మక సంస్థల చేత గుర్తించబడింది. ఆమె మహనీయుల పేర్లు వారి చిత్రపటాలను గుర్తించుకోవడం, దేశ రాజధానులు, ప్రపంచ రాజధానుల వంటి అనేక అంశాల్లో అద్భుతమైన ప్రజ్ఞను కలిగి ఉంది. శుక్రవారం కేటీఆర్ ని కలిసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంతో కూడిన కేసీఆర్ చిత్రపటానికి చెందిన పజిల్ వేగంగా కలిపి కేసీఆర్ చిత్రపటాన్ని తయారుచేసి చూపించింది. బుజ్జి బుజ్జి మాటలు మాట్లాడే బేబీ ఉపాసన ప్రజ్ఞ పాటవాలను చూసి కేటీఆర్ తో పాటు పార్టీ నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బేబీ ఉపాసన సాధించిన రికార్డుల పత్రాలపైన ఆమె తల్లిదండ్రులు కేటీఆర్ సంతకాన్ని ఒక జ్ఞాపకంగా తీసుకున్నారు. బేబీ ఉపాసనకు మంత్రి కేటీఆర్ దీవెనలతో పాటు మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కు చెందిన భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.


## సమస్యలతో వచ్చే ప్రజలను ఆదుకోవాలి



**విశ్వంభర, సూర్యాపేట:** సమస్య లతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల టీ జీ పీ ఎస్ సీ ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించునందుకు అభినందనలు తెలిపారు. రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్ పద్మారావు, సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్లు కల్పించాల్సిందే





**విశ్వంభర,హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బీసీలంటే రెండు జాతీయ పార్టీలకు ఎందుకు చులకన అని నిలదీశారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచీ బీసీలకు తీరని అన్యాయం చేస్తున్న ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా కామారెడ్డి డిక్లరేషన్ ను యధాతథంగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి సర్కారును డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ హయాంలో బీసీల అభివృద్ధి, ఏడాది కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధిపై చర్చించడానికి సిద్ధమా అని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విసిరిన సవాలును ఎమ్మెల్సీ కవిత స్వీకరించారు. "ఎక్కడైనా ఎప్పుడైనా ఏ గల్లీలోనైనా ఏ సెంటర్లోనైనా చర్చకు నేను సిద్ధం. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో మొదటి 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఏంది, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసింది ఏమిటి అన్న దానిపై చర్చించడానికి ఎక్కడికైనా వస్తాను" అని ప్రకటించారు.

శుక్రవారం నాడు ఇందిరా పార్కు వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన "బీసీ మహాసభ"లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. వేలాది మంది ప్రజలు హాజరైన ఈ సభలో దాదాపు 70కిపైగా కుల సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, కామారెడ్డి డిక్లరేషన్ ను యధాతథంగా అమలు చేయాలని, జనగణనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని, అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాన్న నాలుగు తీర్మానాలను బీసీ మహాసభ ఆమోదించింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత ప్రసంగిస్తూ.... ఈ బీసీ మహాసభ తో చరిత్రలో ఒక మైలురాయిని వేశామని అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించారని విస్మరించారు. కనీస మానవత్వం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ వర్గాల్లో ఉన్న 130 కులాలకు ఒక్కో కులానికి ఒక్కో సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వాటిని పరిష్కారం చేయడానికి మాత్రం ముఖ్యమంత్రికి మనసొప్పడం లేదని విమర్శించారు. కుల వృత్తుల వారికి కేసీఆర్ అమలు చేసిన పథకాలను నిలిపివేయడం దారుణనిని, కొత్త పథకాలను అమలు చేయకున్నా కనీసం పాత పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కర్నాటక, బిహార్ వంటి విఫలైన అనుభవాలు ఉన్నా కూడా తొలుత డేడికేటెడ్ కమిషన్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించ లేదని, తెలంగాణ జాగృతి ఉద్యమం చేయడం, హైకోర్టు మొట్టికాయలు వేసేంత వరకు రేవంత్ ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ వేయలేదని తెలిపారు. బీసీల లెక్కలు ఒక కమిషన్ తీస్తుంటే... మరో కమిషన్ నివేదిక ఇస్తుందని, ఇలా చేస్తే కోర్టుల్లో నిలబడుతుందా ? అని అడిగారు.



ఎటువంటి లోటుపాట్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందనని స్పష్టం చేశారు. లేదంటే బీసీల జనాభా ఎంత ఉంటే అంత వాటా ఇచ్చి ఎన్నికల్లోకి వెళ్లాలని సూచించారు. దొంగ లెక్కలు, కాకిలెక్కలు కాకుండా వాస్తవ లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. మాయదారి మాటలతో, మోసపూరిత పనులతో ప్రజలను మభ్య పెట్టవద్దని సూచించారు. బీసీల గురించి ఎందుకు మాట్లాడుతున్నావంటూ కాంగ్రెస్ నాయకులు నన్ను ప్రశ్నిస్తున్నారని, సందర్భం వచ్చింది కాబట్టి మాట్లాడుతున్నానని, ఎన్నికలు పూర్తయ్యాక ఎందుకు మాట్లాడలేదని మళ్లీ కాంగ్రెస్ నాయకులే అంటారని చెప్పారు.

రాజ్యాంగం రచించినప్పుడే బీసీలకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో భారతదేశం అమెరికాను దాటేసేదని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. బీసీలకు రాజ్యాంగ రక్షణను సాధించడమే అంతిమ లక్ష్యమని, అందు కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే, దాన్ని దీర్ఘకాలిక లక్ష్యంగా పెట్టుకొని పోరాటం చేద్దామన్నారు.

మొదటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను తిరస్కరించారని, ఇది బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం కాదా అని ప్రశ్నించారు. మండల్ కమిషన్ ను మొరార్జీ దేశాయ్ నియమించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వాలు కాదని చెప్పారు. మండల్ కమిషన్ నివేదికను కాంగ్రెస్ పార్టీ తొక్కిపెట్టింది కానీ అమలు చేయలేదని, 1980లో మండల్ కమిషన్ నివేదిక ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని అడిగారు. మళ్లీ కాంగ్రెసేతర ప్రధాని వీపీ సింగ్ వచ్చినప్పుడే కమిషన్ నివేదికను అమలు చేసిందని, దాంతో బీసీల కోసం పని చేస్తున్న వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ పార్టీ కూలగొట్టిందని మండిపడ్డారు.

నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని, బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ అన్నారని ప్రస్తావించారు. 2011 కులగణన చేసిన నివేదికను అప్పటి యూపీఏ ప్రభుత్వం బహిర్గతం చేయలేదని, ఆ తర్వాత వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా నివేదిక బయటపెట్టలేదని ఎత్తిచూపారు. కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. తాను చెప్పిన ఈ విషయాలు తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు చేశారు.

కేవలం ప్రాంతీయ పార్టీలు మాత్రమే బీసీలకు న్యాయం చేశాయని అన్నారు. ముఖ్యంగా కేసీఆర్, ఎన్టీఆర్ వంటి ప్రాంతీయ పార్టీల నాయకులు మాత్రమే బీసీలకు న్యాయం చేశారని తెలిపారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీలకు జరిగిన లాభం ఏమిటో ఆలోచించాలని అన్నారు. జంగుపట్టిన ప్రభుత్వ రథచక్రాలు కదులుతున్నాయి

బీసీ సంఘాలతో కలిసి తాము చేసిన ఉద్యమాల వల్లే సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తమ ఉద్యమాలతో జంగుపట్టిన ప్రభుత్వ రథచక్రాలు కదులుతున్నాయని అన్నారు.

సావిత్రీబాయి పూలే ఆడబిడ్డ కాదు... పులిబిడ్డ అని కొనియాడారు. మహిళా విద్యాకు ఎంతగానో కృషి చేశారని, ఎంతో మంది మహిళలకు చదువును నేర్పించిన వ్యక్తి సావిత్రీబాయి అని కీర్తించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సమాజ వికాసం కోసం పని చేశారని చెప్పారు.

ఈ మహాసభలో శాసన మండలి మాజీ చైర్మన్ స్వామీ గౌడ్, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తుల ఉమా, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీంద్ర సింగ్, సుమిత్రా తానోబా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రూప్ సింగ్, ముఠా జైసింహా, గట్టు రామ చందర్ రావు, క్యామ మల్లేశం, పల్లె రవి కుమార్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, మఠం భిక్షపతి, కిశోర్ గౌడ్, ఉపేందర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వరలక్ష్మీ మంచాల, అనంతుల ప్రశాంత్, పెంట రాజేశ్, అప్పాల నరేందర్ యాదవ్, పరకాల మనోజ్ గౌడ్, కిశోర్ యాదవ్, బీసీ సంఘాల నేతలు బొల్ల శివశంకర్, ఆలకుంట హరి, ఆర్వి మహేందర్, గోవర్ధన్ యాదవ్, గొరిగే నరసింహా, గోప సదనందు, కోట్ల యాదగిరి, ఎం నరహరి, దుగట్ల నరేష్, ఇతరి మారయ్య, కుమార స్వామి, గంధాల శ్రీనివాస్ చారి, రమేష్ బాబు, జి హరిప్రసాద్, సురేందర్, విజేందర్ సాగర్, శ్రీధర్ చారి, రవీంద్రనాథ్, కే శ్రీనివాస్, ప్రవీణ్, భారత అఖిల్, హరి దేవ్ సింగ్, సురేష్, మురళీకృష్ణ, నిమ్మల వీరన్న, మందుల శ్రీనివాస్, కే నరసింహ రాజు, ప్రవీణ్, పార్వతయ్య, నరసింహ, కడెకేకర్ రాకేష్, ఆవుల మహేష్, ఎంగులూరి శ్రీను, హుస్సేన్, రామచందర్, వాడేపల్లి మాధవ్, శ్యాంసింగ్ లోదే, దామ శివ కుమార్, వేణుమాధవ్, ఎండి నవీద్, వరలక్ష్మి, స్వప్న, లావణ్య యాదవ్ పద్మా గౌడ్ సూర్య పల్లి పరశురాం, ఏ చాలా దత్తాత్రేయ, జిల్లా నరేందర్, డాక్టర్ కీర్తి లతా గౌడ్, వింజమూరి రాఘవాచారి, సాల్వా చారి, రూపా దేవి, అప్ప సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలి

- రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకోవాలి
- మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలి
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్‌ను రూపొందించాలి
- హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ దిశా నిర్దేశం



**విశ్వంభర, హైదరాబాద్:** రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్‌ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు చైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది.

హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్లు తయారు చేయించాలని చెప్పారు.

మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# సిడ్నీ టెస్టులో మరోసారి భారత్ తడబాటు

- తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులకే భారత్ ఆలౌట్
- టాప్ స్కోరర్‌గా పంత్..
- చివర్లో బుమ్రా కెప్టెన్ ఇన్నింగ్స్
- ఆటముగిసే సమయానికి ఆసీస్ ఒక వికెట్ నష్టానికి 9 పరుగులు
- బుమ్రాతో కొన్‌స్టాస్ వాగ్వాదం..



**సిడ్నీ:** సిడ్నీ టెస్టులోనూ భారత బ్యాటింగ్ తడబాటుకు గురవుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 72.2 ఓవర్లలో 185 పరుగులకే ఆలౌటైంది. రిషభ్ పంత్ (40), రవీంద్ర జడేజా (26), జస్ప్రీత్ బుమ్రా (22), శుభ్‌మన్ గిల్ (20), విరాట్ కోహ్లీ (17), వాషింగ్టన్ సుందర్ (14), యశస్వి జైస్వాల్ (10) పరుగులు సాధించారు. నితీశ్ డకౌట్ కాగా.. కేఎల్ రాహుల్ (4) విఫలమయ్యాడు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ 4, మిచెల్ స్టార్క్ 3, కమిన్స్ 2, నాథన్ లైయన్ ఒక వికెట్ తీశారు.

**మరోసారి అదే బలహీనత..**

ఆస్ట్రేలియాతో వరుసగా ఐదో టెస్టు మ్యాచ్ ఆడుతున్నప్పటికీ.. భారత బ్యాటర్లు ఏమాత్రం మారలేదు. తమ బలహీనతలను బయటపెట్టుకొని విఫలమవుతూనే ఉన్నారు. ఆరంభంలో ఆచితూచి ఆడిన ఓపెనర్లు యశస్వి కేఎల్ ఏకాగ్రతను కోల్పోయారు. స్టార్క్, బోలాండ్ కట్టుదిట్టంగా బంతులు వేయడంతో వికెట్లను సమర్పించారు. సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ లేకపోవడంతో మరింత బాధ్యతగా ఆడాల్సిన విరాట్ కోహ్లీ క్రీజ్‌లో నిలబడినా.. తన బలహీనతను బయటపెట్టాడు. డకౌట్‌గా వెనుదిరగాల్సిన సమయంలో అదృష్టం కలిసొచ్చింది. కానీ, దానిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యాడు. మరోసారి ఆఫ్‌సైడ్ బంతిని వెంటాడి ఔటయ్యాడు. లంచ్ బ్రేక్‌కు ముందు గిల్ అనవసరమైన షాట్‌తో నాథన్‌కు దొరికిపోయాడు. భారత ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్ అయిన పంత్ హాఫ్ సెంచరీ సాధిస్తాడని అభిమానులు భావించారు. కానీ అతడి కోసమే పక్కాగా ప్లాన్ చేసినట్లు షార్ట్ పిచ్ బంతిని షాట్ కొట్టేందుకు యత్నించి ఔటయ్యాడు. ఆ తర్వాత జడేజా, నితీశ్ వరుస బంతుల్లో పెవిలియన్‌కు చేరారు. గత మ్యాచ్‌లో సెంచరీ కొట్టిన నితీశ్ (0) ఆఫ్‌సైడ్ బంతిని కదిలించి ఔటయ్యాడు.

**చివర్లో కెప్టెన్ ఇన్నింగ్స్..**

పెర్త్ టెస్టు మాదిరిగా 150 పరుగులకే భారత్ ఆలౌట్ అవుతుందా? అని ఒక దశలో అనిపించింది. అయితే, కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా దూకుడుగా ఆడి మూడు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి స్కోరు బోర్డును ముందుకుతీసుకెళ్లాడు. ప్రసిధ్ (3)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 20 పరుగులు, సిరాజ్ (3*)తో కలిసి పదో వికెట్‌కు విలువైన 17 పరుగులు జోడించాడు. ఆఖరికి భారీ షాట్‌కు యత్నించి బుమ్రా చివరి వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు.

**ఆసీస్ ఒక వికెట్ నష్టానికి 9 పరుగులు**

భారత్ స్వల్ప స్కోరుకే ఆలౌటైనప్పటికీ.. ఆసీస్‌ను కూడా కంగారు పెట్టేందుకు సిద్ధమైంది. తొలి రోజు ఆట ముగిసేసమయానికి ఆసీస్ మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 9 పరుగులు చేసింది. మరో బంతి పడితే ఆట ముగుస్తుందనగా.. బుమ్రా అద్భుతమైన డెలివరీకి ఉస్మాన్ ఖవాజా (2) పెవిలియన్‌కు చేరాడు. స్లిప్‌లో కేఎల్ రాహుల్ సూపర్ క్యాచ్ పట్టాడు. ఈ ఓవర్ వేస్తుండగానే బుమ్రాతో కొన్‌స్టాస్ (7*) వాగ్వాదానికి దిగబోయాడు. అంపైర్, ఖవాజా కలగజేసుకోవడంతో సర్దుమణిగింది. అయితే, చివరి బంతికి వికెట్ పడటంతో భారత ఆటగాళ్ల సంబరాలు అంబరాన్ని తాకాయి.

**బుమ్రాతో కొన్‌స్టాస్ వాగ్వాదం..**

భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మాట్లాడుతూనే ఉన్న కొన్‌స్టాస్ .. అదే దూకుడుతో బ్యాటింగ్‌ను ప్రారంభించాడు. బుమ్రా వేసిన మొదటి బంతినే బౌండరీగా మలిచాడు. దీంతో మరోసారి పోరు రసవత్తరమని తేలిపోయింది. బుమ్రా బౌలింగ్ వేస్తున్న సమయంలో ఉస్మాన్ ఖవాజా స్ట్రైకింగ్ చేస్తూ మధ్యలో ఆగి సిద్ధమయ్యాడు. ఏమైందంటూ ప్రశ్నించిన బుమ్రా మళ్లీ తన ప్లేస్‌కు వెళ్తుండగా కొన్‌స్టాస్ సమాధానం ఇచ్చాడు. దీంతో బుమ్రా 'ఎందుకు మాట్లాడుతున్నా'వంటూ ప్రశ్నించాడు. కొన్‌స్టాస్ కూడా ఏమాత్రం తగ్గకుండా నోటికి పనిజెప్పాడు. గొడవ పెద్దది అవుతుందేమోనని అంపైర్, ఖవాజా ముందుకొచ్చారు. వారికి సర్ది చెప్పడంతో వివాదం ముగిసింది. ఆ మరుసటి బంతికే ఖవాజా స్లిప్‌లో క్యాచ్ ఇవ్వడంతో భారత ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటూ కొన్‌స్టాస్ వైపు వచ్చారు. అతడు మాత్రం ఏమీ పట్టనట్లుగా డగౌట్ వైపు నడుచుకుంటూ ముందుకు వెళ్లిపోయాడు.





**టాప్ స్కోరర్ పంత్..**

ఆసీస్ బౌలర్ల దెబ్బకు భారత బ్యాటర్లు మరోసారి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. దాదాపు 16 ఓవర్లు ఆడిన రిషభ్ పంత్ (40) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 10, కేఎల్ రాహుల్ 4, గిల్ 20, విరాట్ కోహ్లీ 17, రవీంద్ర జడేజా 26, నితీశ్ డకౌట్, సుందర్ 14, ప్రసిధ్ 3, బుమ్రా 22, సిరాజ్ 3 పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లు స్కాట్ బోలాండ్ 4, స్టార్క్ 3, కమిన్స్ 2, లైయన్ ఒక వికెట్ తీశారు.

**మరికొన్ని విశేషాలు..**

సిడ్నీ మైదానం వేదికగా తొలి ఇన్నింగ్స్‌లో గత 30 ఏళ్ల కాలంలో 200 కంటే తక్కువ పరుగులు నమోదు కావడం ఇది నాలుగోసారి. అందులో మూడు భారత్ చేసినవే కావడం గమనార్హం.

విదేశీ గడ్డపై తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లలోపే ఆలౌట్ కావడం భారత్‌కు ఇది ఏడోసారి.

భారత స్టార్ పేసర్, కెప్టెన్ బుమ్రా బౌలింగ్‌లోనే ఉస్మాన్ ఖవాజా గత 8 ఇన్నింగ్స్‌ల్లో ఆరుసార్లు పెవిలియన్‌కు చేరాడు.

**రికార్డు స్థాయిలో పోటెత్తిన అభిమానులు..**

ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీకి ప్రేక్షకుల నుంచి మునుపెన్నడూ లేనంత ఆదరణ దక్కుతోంది. ప్రతి మ్యాచ్‌కూ అభిమానులు పోటెత్తుతున్నారు. సిరీస్ నిర్ణయాత్మక ఐదో టెస్టు సిడ్నీ వేదికగా జరుగుతోంది. ఈ స్టేడియం కెపాసిటీ 48,000 కాగా.. ఐదో టెస్టు తొలి రోజు టీ విరామ సమయానికి 47,566 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ మైదానంలో ఆసీస్, భారత్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌ల్లో తొలి రోజు ఇదే అత్యధిక హాజరు కావడం విశేషం. అంతేకాదు 1976 నుంచి సిడ్నీలో మొదటి రోజు ఆటకు ఇంత భారీ స్థాయిలో ప్రేక్షకులు రావడం ఇదే తొలిసారి అని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది. ఇక్కడ జనవరి, 2004లో ఆసీస్, టీమ్ఇండియా మధ్య జరిగిన టెస్టుకు ఫస్ట్ డే 44,901 మంది హాజరయ్యారు. జనవరి, 2007లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ టెస్టు ఐదో రోజు ఆటను రికార్డు స్థాయిలో 46,070 మంది వీక్షించారు. భారత్, ఆసీస్ మధ్య ఐదో టెస్టుతో ఈ రెండు రికార్డులు బ్రేక్ అయ్యాయి. మెల్‌బోర్న్‌లో ఇటీవల ముగిసిన బాక్సింగ్ డే టెస్టుకు కూడా అభిమానులు పోటెత్తారు. ఈ మ్యాచ్‌కు తొలి రోజు 87,242, రెండో రోజు 85,147, మూడో రోజు 83,073, నాలుగో రోజు 43,867, ఐదో రోజు 74,362 మంది ప్రేక్షకులు వచ్చారు. దీంతో ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలోనే అత్యధిక మంది (3,73,691) వీక్షించిన మ్యాచ్‌గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే 87 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టింది. 1937లో ఆరురోజుల పాటు జరిగిన యాషెస్ టెస్టును 3,50,534 మంది వీక్షించారు. ఇక, ఆస్ట్రేలియా, భారత్ మధ్య ఐదో టెస్టు విషయానికొస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులకు ఆలౌటైంది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ ఒక వికెట్ నష్టానికి 9 పరుగులు చేసింది. సామ్ కొన్‌స్టాస్ (7*) క్రీజులో ఉన్నాడు.



## కరుణ్ నాయర్ పరుగుల వరద..

### 'అజేయంగా' ప్రపంచ రికార్డు బ్రేక్

**లక్నో:** భారత్ తరఫున టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన కరుణ్ నాయర్ జట్టుకు దూరమై చాలాకాలమే అయింది. అయితే, ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో 33 ఏళ్ల కరుణ్ నాయర్ పరుగుల వరద పారిస్తున్నాడు. విదర్భ కెప్టెన్‌గా ఉన్న అతను సెంచరీల మోత మోగిస్తున్నాడు. ఇప్పటికే వరుసగా రెండు శతకాలు బాదిన అతను.. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ (112; 101 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) మూడంకెల స్కోరు సాధించి హ్యాట్రిక్ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలోనే ఓ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి కాసేపటికే ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌తో కరుణ్ నాయర్ లిస్ట్ ఎ క్రికెట్‌లో నాటౌట్‌గా నిలుస్తూ అత్యధిక పరుగులు (542) చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు జేమ్స్ ఫ్రాంక్లిన్ (527) పరుగులు పేరిట ఉండేది. గత నాలుగు మ్యాచ్‌ల్లో కరుణ్ నాయర్ నాటౌట్‌గా నిలిచాడు. జమ్మూ కాశ్మీర్‌పై (112*; 108 బంతుల్లో), ఛత్తీస్‌గఢ్‌పై (44*), చండీగఢ్‌పై (163*; 107 బంతుల్లో), తమిళనాడుపై (111*; 103 బంతుల్లో) పరుగుల వరద పారించాడు. దీంతో విదర్భ ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. కరుణ్ 2016లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టులో ట్రిపుల్ సెంచరీ బాదిన సంగతి తెలిసిందే. ఐపీఎల్‌లో గత రెండు సీజన్లలో అన్‌సోల్డ్‌గా ఉండగా.. ఇటీవల ముగిసిన మెగా వేలంలో రూ.50 లక్షలకు దిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది.

## ప్రభ్‌సిమ్రన్ సింగ్ హ్యాట్రిక్ సెంచరీ..

### పంజాబ్ అరుదైన రికార్డు



**హైదరాబాద్:** టీమ్ఇండియాలో చోటు కోసం ఎదురుచూస్తున్న పంజాబ్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ విజయ్ హజారే ట్రోఫీలో దుమ్మురేపుతున్నాడు. హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ప్రభ్‌సిమ్రన్ (137; 105 బంతుల్లో 20 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతక్కొట్టాడు. ఇది అతడికి వరుసగా మూడో సెంచరీ కావడం విశేషం. గత రెండు మ్యాచ్‌ల్లో.. ముంబయిపై (150*), సౌరాష్ట్రపై (125) సెంచరీలు బాదాడు. హైదరాబాద్‌తో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ (93; 72 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లు) కూడా అదరగొట్టాడు. అభిషేక్, ప్రభ్‌సిమ్రన్ జోడీ తొలి వికెట్‌కు 196 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. రమణ్‌దీప్ సింగ్ (80; 53 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) కూడా దంచికొట్టాడు. అన్మోల్‌ప్రీత్ (46), నేహల్ వధేరా (35) పరుగులు చేశారు. దీంతో పంజాబ్ 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 426 పరుగులు చేసింది. ఈ క్రమంలోనే విజయ్ హజారే ట్రోఫీలో ఒకే సీజన్‌లో రెండు సార్లు 400 పైచిలుకు స్కోరు చేసిన తొలి జట్టుగా పంజాబ్ రికార్డు సృష్టించింది.

427 పరుగుల లక్ష్యఛేదనలో హైదరాబాద్ 346 రన్స్‌కు ఆలౌటైంది. కె నితీశ్ రెడ్డి (111) శతకం బాదాడు. తనయ్ త్యాగరాజన్ (74) రాణించాడు. గత మ్యాచ్‌లో పంజాబ్.. సౌరాష్ట్రపై 424/5 స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో అభిషేక్ (170; 96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 425 పరుగుల లక్ష్యఛేదనలో సౌరాష్ట్ర 367 పరుగులకు ఆలౌటైంది. 24 ఏళ్ల ప్రభ్‌సిమ్రన్ ఐపీఎల్‌లోనూ పంజాబ్‌కే ఆడాడు. గత రెండు సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేసి జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. 2023 సీజన్‌లో ఓ సెంచరీ కూడా చేశాడు. దీంతో 2025 సీజన్‌కు ముందు నిర్వహించిన మెగా వేలానికి ముందు ఇతడిని రూ.4 కోట్లకు పంజాబ్ రిటైన్ చేసుకుంది.

# రోహిత్ 'రిటైర్మెంట్' ఖాయమేనా?

- తదుపరి విరాట్ కోహ్లీనేనా?
- ఇప్పుడు క్రికెట్ అభిమానుల నోళ్లల్లో ఆ రెండే పేర్లు

**ముంబయి:** ఇప్పుడు క్రికెట్ అభిమానుల నోళ్లల్లో రెండే పేర్లు.. రోహిత్, విరాట్ కోహ్లీ. ఆస్ట్రేలియా పర్యటనలో దారుణంగా విఫలమైన భారత క్రికెటర్లు. టెస్టు కెరీర్‌కు గుడ్‌బై చెప్పే సమయం ఆసన్నమైందంటూ కథనాలు. రోహిత్ రిటైర్మెంట్ తీసుకోవడం ఖాయమేనని.. ఇక విరాట్‌పైనా రిటైర్మెంట్ కత్తి వేలాడుతోంది. సిడ్నీ టెస్టు అనంతరం సంచలన నిర్ణయాలు ఉంటాయని క్రికెట్ ప్రపంచం కోడై కూస్తోంది. మరి ఇది ఛాంపియన్స్ ట్రోఫీపైనా ప్రభావం పడుతుందేమోనని మరి కొందరి ఆందోళన.

'మా కెప్టెన్ రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకొనేందుకు మొగ్గు చూపాడు. అతడికి బదులు గిల్ తుది జట్టులోకి వచ్చాడు. జట్టు కోసం రోహిత్ ఇలా ఆలోచించాడు' సిడ్నీటెస్టు టాస్ సమయంలో బుమ్రా చెప్పిన మాటలివి. కానీ, అతడిని బలవంతంగా పక్కన పెట్టారనేది సోషల్ మీడియాలో వస్తున్న కామెంట్లు. టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించేలా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో రోహిత్ మూడే ఆడాడు. అందులోనూ 31 పరుగులు మాత్రమే చేశాడు. ఓపెనర్‌గానూ, ఆరో స్థానంలో వచ్చినా పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డాడు. ఒక్కసారి మాత్రమే డబుల్ డిజిట్ సాధించడం గమనార్హం. కనీసం క్రీజ్‌లో పాతుకుపోదామనే ఆలోచన కూడా చేయలేకపోతున్నాడు. అలాగని దూకుడుగా ఆడటంలోనూ విఫలమయ్యాడు.

**అక్కడే అనుమానం మొదలు..**

వరుసగా విఫలం కావడంతో తనకు తాను శిక్ష విధించుకోవాలని భావించాడో, లేకపోతే మేనేజ్‌మెంట్ 'బలవంతం'గా నిర్ణయం తీసుకొనేలా చేసిందో తెలియదు కాని రోహిత్ సిడ్నీ టెస్టు (AUS vs IND) బరిలో దిగలేదు. అంతేకాకుండా 16 మందితో కూడిన స్క్వాడ్‌లోనూ పేరు లేకుండాపోయింది. దీంతో ఈ మ్యాచ్ అనంతరం టెస్టులకు వీడ్కోలు చెప్పేస్తాడనే అనుమానాలకు మరింత బలం చేకూరింది. జట్టు కోసం త్యాగం చేశాడని చెబుతున్నా.. మళ్లీ టెస్టులు ఆడే అవకాశం ఇప్పట్లో లేదు. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో గెలిచి.. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు వెళ్తేనే భారత్ మరో టెస్టు ఆడగలిగేది. జూన్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ ఉంది. ఆలోగా భారత్ ఎలాంటి టెస్టులను ఆడేది ఉండదు. కాబట్టి, మెల్‌బోర్న్ వేదికగా ఆసీస్‌తో ఆడిన బాక్సింగ్ డే టెస్టు రోహిత్‌కు చివరిదిగా భావించాల్సి ఉంటుంది. సిడ్నీ మ్యాచ్ ఆరంభంలో డ్రెస్సింగ్ రూమ్ అవల కనిపించడం కూడా రిటైర్మెంట్ వార్తలను బలపరుస్తున్నాయి.



**ఇక అందరి చూపు విరాట్ కోహ్లీ వైపే..**

రోహిత్ శర్మ తర్వాత అందరూ విరాట్ కోహ్లీ ఆట గురించే అందరూ మాట్లాడుకుంటారు. ఈ సిరీస్‌లో ఒక్క సెంచరీ మినహా పెద్దగా ప్రభావం చూపించలేదు. ఇప్పుడు సిడ్నీ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ (17 పరుగులు) తన బలహీనతను మరోసారి బయటపెట్టాడు. ఆఫ్‌సైడ్ బంతిని కదిలించి పెవిలియన్‌కు చేరాడు. ఆసీస్‌తో టెస్టు సిరీస్‌లో ఎక్కువసార్లు ఇదేవిధంగా ఔట్ కావడం గమనార్హం. పుజారా, రహానె లేని మిడిలార్డర్‌ను కోహ్లీ కాపాడుతాడని భావిస్తే.. తన స్థాయికి తగ్గ ఆటను ఆడలేకపోతున్నాడు. ఐదు మ్యాచుల్లో 8 ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్ 184 పరుగులు చేశాడు. ఆసీస్ గడ్డపై మంచి రికార్డు ఉన్న అతడిని ఈసారి ఆతిథ్య జట్టు బౌలర్లు కట్టడి చేయడంలో సఫలమయ్యారు. ఒకవేళ సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ రాణించకపోతే మాత్రం 'రిటైర్మెంట్' ఒత్తిడి ఇంకాస్త పెరగనుంది.

**ఇద్దరూ ఒకేసారి చెబుతారా?**

టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పారు. ఇప్పుడు కూడా అదే బాటలో పయనిస్తారా? లేదా? అనేది చూడాలి. సిడ్నీ టెస్టు అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని తెలుస్తోంది. ఆసీస్‌తో బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తర్వాత భారత్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్‌లను ఆడనుంది. ఫిబ్రవరిలో ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగనుంది. రోహిత్, విరాట్ కేవలం టెస్టులకే వీడ్కోలు చెబితే.. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడతారు. అలాకాకుండా అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెబితే ఇదే వారిద్దరికి చివరి సిరీస్‌గా మిగిలిపోనుంది. పదకొండేళ్ల తర్వాత మరోసారి ఛాంపియన్స్ గెలవాలనే లక్ష్యంతో భారత్ ఉంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో తొలి ఐసీసీ ట్రోఫీ కావడం గమనార్హం. ఒకవేళ రోహిత్ జట్టులో లేకపోతే.. హార్దిక్ పాండ్య లేదా శుభ్‌మన్ గిల్‌లో ఒకరు సారథిగా మారే అవకాశం లేకపోలేదు. మరి మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# వన్డే కెప్టెన్‌గా హార్దిక్ పాండ్య?



**ముంబయి:** నూతన సంవత్సరంలో భారత క్రికెట్‌లో సమూల మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ లేకుండానే ఆస్ట్రేలియాతో అత్యంత కీలకమైన ఐదో టెస్టును భారత్ ఆడుతోంది. రోహిత్‌తోపాటు విరాట్ కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు చెబుతారనే వార్తలు వస్తున్నాయి. తాజాగా మరో కథనం క్రికెట్ అభిమానుల్లో కొత్త చర్చకు దారితీసింది. టీమ్ఇండియా వన్డే ఫార్మాట్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యను బీసీసీఐ ఎంపిక చేయబోతోందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు పాండ్యను కెప్టెన్‌గా చేసి.. ఆ తర్వాత పూర్తిస్థాయి సారథిగా కొనసాగిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఆతిథ్యంలో ఫిబ్రవరిలో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా రోహిత్‌కు బదులు పాండ్య నాయకత్వంలో ఆడాల్సి ఉంటుంది. అప్పుడు రోహిత్ జట్టులో ఆటగాడిగా ఉంటాడా? టెస్టులతోపాటు వన్డేలకూ గుడ్‌బై చెబుతాడా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ఇప్పటికే విరాట్‌తో కలిసి రోహిత్ టీ20లకు వీడ్కోలు చెప్పిన సంగతి తెలిసిందే. ఒకవేళ బీసీసీఐ సిడ్నీ టెస్టు పూర్తయ్యేలోపే హార్దిక్‌ను ప్రకటిస్తే.. రోహిత్ టెస్టులతోపాటు వన్డేలకూ రిటైర్మెంట్ ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మరోవైపు కోహ్లీ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఇప్పటికే అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీలను వదిలేసిన విరాట్ బ్యాటర్‌గానే కొనసాగుతున్నాడు. ఆసీస్ పర్యటనలో తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడి ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలనే ఆలోచనలో కోహ్లీ ఉన్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం జట్టుకే ప్రాధాన్యం ఇస్తాడు. ఫామ్‌లో లేకపోతే స్టార్‌నైనా పక్కన పెట్టేందుకు వెనుకాడనని ఇప్పటికే 'రోహిత్' విషయంతో తేలిపోయింది.

**మూడు ఫార్మాట్లు.. ముగ్గురు కెప్టెన్లు!**

భారత టీ20 జట్టు సారథిగా సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు. అతడి నాయకత్వంలోనే భారత్ ఇటీవలే సిరీస్‌లను ఆడుతోంది. వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోనూ దిగేందుకు ఛాన్స్ ఉంది. ఇక టెస్టులకు రోహిత్ గుడ్‌బై చెబితే.. ఇప్పుడు తాత్కాలిక కెప్టెన్‌గా ఉన్న జస్ప్రీత్ బుమ్రాను మేనేజ్‌మెంట్ పూర్తిస్థాయి నాయకుడిగా కొనసాగించే అవకాశం ఉంది. వన్డేలకు హార్దిక్‌ను ప్రకటిస్తే.. అప్పుడు మూడు విభిన్న ఫార్మాట్లకు వేర్వేరు సారథులు ఉన్నట్లు అవుతుంది. భారత క్రికెట్‌లో గతంలో ఎప్పుడూ ఇలా చూడలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్ (వన్డేలు, టీ20లు)కు ఒకరు, టెస్టులకు మరొకరు కెప్టెన్సీ చేసిన దాఖలాలు మాత్రమే ఉన్నాయి.

## రోహిత్‌ను తప్పించామని ఎందుకు చెప్పడం లేదు?: మార్క్ టేలర్



**సిడ్నీ:** టీమ్ఇండియా క్రికెట్‌లో ఇప్పుడు ఒకటే చర్చ. సిడ్నీ టెస్టులో రోహిత్ శర్మ ఆడటం లేదు. అతడికి బదులు సారథిగా జస్ప్రీత్ బుమ్రా జట్టును నడిపిస్తున్నాడు. 'విశ్రాంతి' పేరుతో రోహితే బెంచ్‌పై కూర్చున్నాడని టాస్ సమయంలో బుమ్రా తెలిపాడు. ఇప్పటికీ తమ కెప్టెన్ అతడేనని వ్యాఖ్యానించాడు. అయితే రవిశాస్త్రి, సునీల్ గావస్కర్ మాత్రం రోహిత్ ఇప్పటికే తన చివరి టెస్టును (మెల్‌బోర్న్ వేదికగా) ఆడేశాడంటూ పేర్కొనడం గమనార్హం. ఈ క్రమంలో రోహిత్‌కు విశ్రాంతి అని చెబుతున్నా.. అది తప్పించడమేనని ఆసీస్ మాజీ క్రికెటర్ మార్క్ టేలర్ వ్యాఖ్యానించాడు. భారత మేనేజ్‌మెంట్ తీరుపైనా విమర్శలు గుప్పించాడు.

''రోహిత్‌ను తప్పించారనే నేను ఇప్పటికీ అనుకుంటున్నా. కీలకమైన ఐదో టెస్టుసమయంలో కెప్టెన్ విశ్రాంతి తీసుకోవాలనుకోవడం ఎక్కడా జరగదు. సిరీస్ నిర్ణయాత్మక టెస్టు మ్యాచ్ ఇది. అందుకే, అతడిని తప్పించారు. కానీ, భారత మేనేజ్‌మెంట్ మాత్రం ఆ విషయం చెప్పడం లేదు. దానర్థం అతడు శాశ్వతంగా టెస్టులు ఆడడని కాదు. ఇప్పుడు ఫామ్‌లో లేకపోవడంతో ఈ మ్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఇది ప్రొఫెషనల్ క్రికెట్‌లో తప్పదు. కానీ, రోహిత్ విషయంలో ఇది దురదృష్టకరమే'' అని టేలర్ తెలిపాడు.

**ఇదే తొలిసారేమో: గావస్కర్**

''కీలకమైన టెస్టు మ్యాచ్‌లో జట్టు విజయం కోసం రోహిత్ ఇలా ఆలోచించాడు. అతడే కెప్టెన్. ఒక్కోసారి సెలక్టర్, కోచ్, మేనేజర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. అతడి ఫామ్ దృష్ట్యా.. గిల్ తుది జట్టులో ఉంటే బాగుంటుందని భావించాడు. ఇతర జట్లలో ఇది సాధారణమే. కానీ, భారత్ విషయానికొచ్చేసరికి భిన్నం. ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి సారథి కూడా రోహిత్ అయ్యుండొచ్చు. నేను కూడా సారథిగా ఉన్నప్పుడు పరుగులు చేయడంలో ఇబ్బందిపడ్డా. అప్పుడు నా ఆర్డర్‌ను మార్చుకొన్నా. మళ్లీ ఫామ్‌ను అందుకొన్నా. రోహిత్ విషయంలో మనం ఇప్పటికే అతడి చివరి టెస్టును చూశామని అనుకుంటున్నా'' అని గావస్కర్ వెల్లడించాడు.

**సోషల్ మీడియాలో గంభీర్‌పై రోహిత్ ఫ్యాన్స్ ఫైర్**

సిడ్నీ టెస్టులో రోహిత్ ఆడకపోవడంతో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. తమ అభిమాన క్రికెటర్‌ను పక్కనపెట్టడంపై రోహిత్ అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇదంతా గంభీర్ కావాలనే చేస్తున్నాడని.. జట్టును చీల్చే కుట్ర చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పించారు.

## వాహనాలు, ప్లాట్‌లు.. పీఎస్‌బీలు నిర్వహించే ఇ-వేలానికి సింగిల్ పోర్టల్

**ఢిల్లీ:** ఫ్లాట్‌లు, కమర్షియల్ ప్రాపర్టీలు, వాహనాల ఇవేలం ప్రక్రియకు సంబంధించి కొత్త వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చింది. ఆధునికీకరించిన బ్యాంక్‌నెట్ పోర్టల్‌ను ఫైనాన్షియల్ సర్వీసెస్ కార్యదర్శి ఎం నాగరాజు ప్రారంభించారు. ప్రభుత్వరంగ బ్యాంకులు (పీఎస్‌బీలు) నిర్వహించే ఇవేలం ఆస్తులకు సంబంధించిన సమాచారం ఇందులో ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వేలంలో పాల్గొనాలనుకునే కొనుగోలుదారులు, మదుపర్లకు ఈ పోర్టల్ గమ్యస్థానంగా ఉంటుందని పేర్కొంది. బ్యాంక్‌నెట్ పోర్టల్‌లో ఇవేలానికి వచ్చిన ఫ్లాట్‌లు, ఇండిపెండెంట్ హౌస్‌లు, ఓపెన్ ప్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీలు, ఇండస్ట్రియల్ ప్రాపర్టీలు, బిల్డింగులు, షాపులు, వాహనాలు, మెషినరీ, వ్యవసాయం, వ్యవసాయేతర భూములు వంటి సమాచారం కనిపిస్తుందని ఆర్థిక శాఖ తెలిపింది. అన్నింటి సమాచారం ఒకే చోట ఉండడం వల్ల సులువుగా ఇఆక్షన్‌లో పాల్గొడానికి వీలవుతుందని పేర్కొంది. ఇప్పటికే 1,22,500 ప్రాపర్టీలను పాత పోర్టల్ నుంచి కొత్త పోర్టల్‌కు మార్చినట్లు తెలిపింది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది.



# సంక్రాంతికి వస్తున్నాంలో నా డ్రీం రోల్ చేశాను

**○ హీరోయిన్ మీనాక్షి చౌదరి**

**విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్ గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.**

**'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో పార్ట్ కావడం ఎలా అనిపిస్తోంది ?**

మీనాక్షి : చాలా ఆనందంగా వుంది. చాలా గ్రేట్ ఫుల్ గా వున్నాను. ఫస్ట్ టైం కామెడీ జోనర్ ట్రై చేశాను. ఇందులో కామెడీ స్పేస్ లో కాప్ రోల్ ప్లే చేయడం చాలా ఎక్సయిటింగ్ గా వుంది. నన్ను కాప్ రోల్ చూడటం ఆడియన్స్ కి కూడా ఓ కొత్త ఎక్స్ పీరియన్స్. ఫస్ట్ టైం ఇందులో యాక్షన్ సీక్వెన్స్ లు చేశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

సంక్రాంతి రావడం ఎలా అనిపిస్తోంది ?

మీనాక్షి : లాస్ట్ ఇయర్ సంక్రాంతికి గుంటూరు కారం రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది. ఈ జర్నీ ఒక డ్రీమ్ లా వుంది. నన్ను బిలీవ్ చేసిన ఇంత మంచి అవకాశాల్ని ఇచ్చిన దర్శక నిర్మాతలు ధన్యవాదాలు. నన్ను నేను నిరూపించుకునే మంచి కథలు, పాత్రలు రావడం చాలా సంతోషంగా వుంది.

**ఇందులో కాప్ రోల్ కోసం ఏదైనా రిఫరెన్స్ తీసుకున్నారా ?**

మీనాక్షి : కాప్ రోల్ చేయాలనేది నా డ్రీం. లక్కీ నా కెరీర్ బిగినింగ్ లోనే రావడం సంతోషంగా వుంది. రిఫరెన్స్ ఏమీ తీసుకోలేదు. మా డాడీ ఆర్మీ ఆఫీసర్. ఆఫీసర్ బాడీ లాంగ్వేజ్ పై ఐడియా వుంది. నేను కూడా కొంత హోం వర్క్ చేశాను.

**వెంకటేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

మీనాక్షి : వెంకటేష్‌తో వర్క్ చేయడం సూపర్ ఎక్స్ పీరియన్స్. ఆయన వండర్ ఫుల్ హ్యూమన్. ఆయనలో ఎప్పుడూ ఒక ఆనందం కనిపిస్తుంటుంది. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. అనిల్, వెంకీది సూపర్ హిట్ కాంబినేషన్. సెట్ లో కూడా ఒక మంచి రేపో వుండేది. సీన్స్ అన్నీ ఫ్లోలో అద్భుతంగా జరిగాయి. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

**ఐశ్వర్య రాజేష్ తో కలసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి ?**

మీనాక్షి : ఐశ్వర్య రాజేష్ ఎస్టాబ్లెస్ యాక్టర్. ఐశ్వర్య నటించిన చాలా సినిమాలు చూశాను. ఒక ఫ్యాన్ మూమెంట్ లా అనిపించింది, తను చాలా పాజిటివ్‌గా వుంటారు. తనతో కలసి పని చేయడం హ్యాపీగా అనిపించింది. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**ఈ సినిమా పాటలు.. భీమ్స్ మ్యూజిక్ గురించి?**

మీనాక్షి : నేను యాక్ట్ చేసిన సినిమాలో అన్ని పాటలు సూపర్ హిట్ కావడం ఇదే తొలిసారి. గోదారి గట్టు సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. తర్వాత నా పేరు 'మీను' మీద వచ్చిన పాటకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మ్యూజిక్ ఎలా అయితే బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో సినిమా కూడా అలానే బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నాను.

**సినిమా ప్రమోషన్స్ ని వెరైటీగా చేయడం ఎలా అనిపిస్తోంది ?**

మీనాక్షి : ఈ సినిమా ప్రమోషన్స్ కి నా దగ్గర టైం వుంది. కొత్త కొత్త ఐడియాలతో సినిమాని ప్రమోట్ చేస్తున్నాం. వెంకీ మామ క్యారెక్టర్స్ తో స్కిట్ చేయడం చాలా ఫన్ ఎక్స్ పీరియన్స్.

**అనిల్ రావిపూడి డైరెక్షన్ లో చేయడం ఎలా అనిపించింది ?**

మీనాక్షి : అనిల్ గారి కామెడీ టైమింగ్ ఫెంటాస్టిక్. కామెడీ తీయడం అంత ఈజీ కాదు. సీన్ బెటర్ మెంట్ కోసం స్పాంటినియస్ గా ఆలోచించాలి. సీన్ బెటర్ చేయడంలో అనిల్ ఆలోచనలు చాలా అద్భుతంగా వుంటాయి. నేను కామెడీ చేయడం ఫస్ట్ టైం. ఆయన చాలా ఓపికగా ప్రతీది డిటేయిల్ గా ఎక్స్ ప్లేయిన్ చేశారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

**'సంక్రాంతికి వస్తున్నాం' ఏ జోనర్ ఫిల్మ్ ?**

మీనాక్షి : ఇది మంచి ఫ్యామిలీ సబ్జెక్ట్. మేజర్ పోర్షన్ కామెడీ వుంటుంది. ఇది క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. అన్నీ ఎమోషన్స్ వుంటాయి.

**అన్ స్టాపబుల్ లో బాలయ్యని కలవడం ఎలా అనిపించింది?**

మీనాక్షి : బాలయ్య వన్ అండ్ ఓన్లీ ఓజీ.(నవ్వుతూ) ఎప్పుడూ యాక్టివ్ అండ్ ఎనర్జిటిక్‌గా వుంటారు. చాలా ఎమోషనల్ అండ్ వండర్ ఫుల్ పర్సన్.

**కొత్త సినిమాల గురించి ?**

మీనాక్షి : నవీన్ పోలిశెట్టితో ఒక సినిమా చేస్తున్నాను. మరో రెండు సినిమాలు మేకర్స్ అనౌన్స్ చేస్తారు. ఈ ఏడాది వండర్ ఫుల్‌గా వుంటుందని ఆశిస్తున్నాను.

# బార్బరిక్ టీజర్ లాంచ్

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, సత్యం రాజేష్, ఉదయ భాను వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా ఈ చిత్ర టీజర్‌ను శుక్రవారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మారుతి మాట్లాడుతూ.. 'బార్బరిక్ సినిమా కోసం నేనేమీ పని చేయలేదు. ఈ టీంకు సలహాలు, సూచనలు మాత్రమే ఇచ్చాను. ఇది చాలా రిస్కీ జానర్ అని చెప్పాను. మోహన్, రాజేష్ చాలా కాన్ఫిడెన్స్‌తో సినిమాను స్టార్ట్ చేశారు. విజయ్ ఈ సినిమా కోసం చాలా ఖర్చు పెట్టారు. విజయ్ అతి తక్కువ టైంలోనే పెద్ద ప్రొడ్యూసర్ కానున్నారు. విజయ్ తో కలిసి జీతెలుగుతో మరో సినిమాను చేయబోతున్నాను.

మోహన్ లోపలకి బార్బరికుడు వెళ్లిపోయాడు. మోహన్‌లో చాలా ఎనర్జీ ఉంది. ఈ మూవీని చాలా చక్కగా తీశారు. రమేష్‌రెడ్డి కెమెరా వర్క్ అద్భుతంగా ఉంది. ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ చిత్రానికి మంచి సంగీతాన్ని ఇచ్చారు. ఈ మూవీ చాలా కొత్తగా ఉంటుంది. మైథలాజికల్ పాయింట్‌లో ఉన్న పాత్ర ప్రజెంట్ జనరేషన్‌కి వస్తే ఎలా ఉంటుందో చూపించారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుంది.



సత్య రాజ్ బాహుబలి చేశారు.. బార్బరిక్ కూడా చేశారు. ఆయనకు కథ నచ్చితే వెంటనే ఓకే చెబుతారు. ఆయనతో నేను ప్రతిరోజూ పండగే వంటి మంచి సినిమాను చేశాను. ఈ మూవీని అందరూ ఎంకరేజ్ చేయాలి' అని అన్నారు.

సత్య రాజ్ మాట్లాడుతూ.. 'బార్బరిక్ టీంకు ఇక ప్రతి రోజూ పండుగే. ఇది పక్కా కమర్షియల్ సినిమా. ఇకపై మేం అంతా రాజా సాబ్‌లమే. డైరెక్టర్ మోహన్ నాకు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ సినిమాకు కథే హీరో. నిర్మాత విజయ్ పాల్ రెడ్డి, రాజేష్ టీంను చక్కగా చూసుకున్నారు. సత్యం రాజేష్ సినిమాలో నాతో పాటే ఉంటారు. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఏజ్డ్ యాక్షన్ హీరో అనే ట్యాగ్ కోసం నేను ప్రయత్నిస్తున్నాను. ఈ మూవీతో నాకు ఆ ట్యాగ్ వస్తుంది. నన్ను తెలుగులో డబ్బింగ్ చెప్పమని అన్నారు. హిందీ, కన్నడ, తమిళంలోనూ డబ్బింగ్ చెప్పాను. ఈ సినిమా పెద్ద హిట్ కాబోతోంది' అని అన్నారు.

నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల మాట్లాడుతూ.. 'వానర సెల్యూలాయిడ్ అనేది మా తల్లిదండ్రుల పేరు మీదుగా పెట్టాను. మారుతితో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆయనకు ఎప్పుడూ రుణ పడి ఉంటాను. బార్బరిక్ లాంటి పెద్ద సినిమాను చేస్తానని నేను అనుకోలేదు. ఈ మూవీ కోసం ఇంఫ్యూజన్ బాండ్‌ను తీసుకొచ్చాను. సినిమా అద్భుతంగా ఉండబోతోంది' అని అన్నారు.

హీరోయిన్ సాంచి రాయ్ మాట్లాడుతూ.. 'బార్బరిక్ టీజర్ అందరికీ నచ్చుతుంది. ఇది నాకు ఫస్ట్ తెలుగు సినిమా. నాకు ఇక్కడ అనంతమైన ప్రేమ లభిస్తుందని ఆశిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. ఈ సినిమా పెద్ద హిట్ కాబోతోంది' అని అన్నారు.



## భైరవం నుంచి ఓ వెన్నెల లాంచ్ చేసిన నాని

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ 'భైరవం' ఫస్ట్ లుక్ పోస్టర్లు క్యూరియాసిటీని పెంచాయి. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలుగా నటిస్తున్నారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. నేచురల్ స్టార్ నాని ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ లాంచ్ చేశారు.

శ్రీచరణ్ పాకాల వైబ్రెంట్ఎనర్జిటిక్ మెలోడీని కంపోజ్ చేశారు. రస్టిక్ బ్యాక్ డ్రాప్ లో సెట్ చేసిన ఈ సాంగ్ విజువల్స్ కంపోజిషన్ గ్రౌండెడ్ ఫీల్ ని అందిస్తున్నాయి.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ రస్టిక్ అవతార్‌లో కనిపించారు. లుంగీ ధరించి ఎనర్జిటిక్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ తో అలరించారు. వెన్నెల పాత్రలో అదితి పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకుంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది.

అనురాగ్ కులకర్ణి, యామిని ఘంటసాల కంప్లీట్ ఎనర్జీతో పాడారు. తిరుపతి జవాను రాసిన లిరిక్స్ బెల్లంకొండ పాత్రలోని ఎమోషన్స్ ని, అతను వెన్నెల పట్ల తనకున్న ప్రేమను అందంగా చూపించాయి.ఈ బ్యూటీఫుల్ మెలోడీకి ఇన్స్టంట్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు. నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై.

# రైజ్ ఆఫ్ డ్రాగన్ సాంగ్ విడుదల

దక్షిణాది సినీ రంగం ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటి ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'లవ్ టుడే'. ఈ చిత్రంలో హీరోగా నటిస్తూనే ప్రదీప్ రంగనాథన్ సినిమాను డైరెక్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి ఈ హిట్ కాంబినేషన్ చేతులు కలిపి రూపొందిస్తోన్న చిత్రమే 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ చిత్రానికి కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేష్, కల్పాతి ఎస్.సురేష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీని 'ఓరి దేవుడా' ఫేమ్ అశ్వత్ మారిముత్తు డైరెక్ట్ చేస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపొందుతోన్న 26వ సినిమా ఇది.

కొన్నాళ్లు ముందు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా అనౌన్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియోకు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి రైజ్ ఆఫ్ డ్రాగన్ అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేయటం అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

లియోన్ జేమ్స్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీలోని పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా.. లియోన్ జేమ్స్, నదీషా థామస్ పాడారు. ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తొలిసారి ఈ పాటలో డాన్స్ చేయటం విశేషం. హీరో ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి ఆయన చేసిన డాన్స్ చూస్తుంటే అందరిలో సరికొత్త ఉత్సాహం కలుగుతుంది.

ఈ ఎమోషనల్ మూవీకి అర్చనా కల్పాతి క్రియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తుంటే ఐశ్వర్యా కల్పాతి అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రదీప్ ఇ.రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎం.వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా చేస్తున్న ఈ చిత్రంలో కె.ఎస్. రవికుమార్, మిస్కిన్, వి.జె.సిద్ధు, హర్షత్ ఖాన్, అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్న ధర్మ



ప్రతిభ గల యువ హీరోలను స్టార్స్ ను చేస్తుంటారు తెలుగు ఆడియెన్స్. పర్ ఫార్మెన్స్ తో మెప్పిస్తే చాలు తమ ఆదరణ చూపిస్తారు. ఇలా తన తొలి చిత్రం "డ్రింకర్ సాయి"తో తెలుగు ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్నారు యువ హీరో ధర్మ. ఈ నెల 27న థియేటర్స్ లోకి వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుని మంచి విజయాన్ని సాధించింది.

"డ్రింకర్ సాయి" సినిమాలో హీరో ధర్మ తన డ్యాన్సులు, ఫైట్స్, యాక్టింగ్‌తో అందరినీ మెప్పించాడు. సాయి పాత్రలో ధర్మ చేసిన పర్ ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. టీజింగ్, ఫన్, ఎమోషనల్ సీన్స్ లో మెచ్యూర్డ్ యాక్టింగ్ చేశాడు ధర్మ. మరో ప్రామిసింగ్ యంగ్ హీరో టాలీవుడ్ కు దొరికినట్లే అనే టాక్ "డ్రింకర్ సాయి" రిలీజ్ అయ్యాక ఇండస్ట్రీలో వినిపిస్తోంది. హీరో ధర్మ స్ట్రాంగ్ కెరీర్ కు "డ్రింకర్ సాయి" ఫస్ట్ స్టెప్ అయ్యింది.



# #BSS12 పోస్టర్ విడుదల

యాక్షన్‌హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ #BSS12. డెబ్యుటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న #BSS12 బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్ లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీ.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అతని క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అతన్ని అడ్వంచర్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారు. రెండు కాళ్లను సీటుపై పెట్టుకుని బైక్‌ను నడుపుతూ ధైర్యంగా దూసుకెలుతున్న లుక్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్ మూమెంట్ ఇంటెన్సిటీ పెంచింది. ఒక విశాలమైన లోయ, అతని వెనుక ఒక కొండపై విష్ణువు నామాలు కనిపించడం అద్భుతంగా వుంది. ఈ పవర్ ఫుల్ విజువల్ డేంజర్, అడ్వంచర్, డివైన్ ఎనర్జీని ప్రజెంట్ చేస్తోంది. బెల్లంకొండ అడ్వంచర్ స్టంట్స్ ఇంటెన్స్ యాక్షన్‌లతో కూడిన పాత్రను పోషిస్తున్నందున ప్రేక్షకులు మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఆశించవచ్చు. ఈ ఒకల్ట్ థ్రిల్లర్ 400 ఏళ్ల నాటి దశావతార ఆలయం నేపథ్యంలో వుంటుంది. ఇందులో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. శివేంద్ర సినిమాటోగ్రాఫర్, లియోన్ జేమ్స్ సంగీతం, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com